శ్రీ మ త్

అ భి న వ స ర స్వ తి.

———:(o):———

[ఇది మాసమునకొకసారి ప్రచురింపఁబడును.]

సంపుటము ౨ | జానపాడు — సౌమ్య సం॥ మాఘ ఫాల్గునములు. | సంచిక ౨-3

స్వ వి ష య ము.

———

చదువరులారా !

అభినవసరస్వతి యీసంవత్సర మే నెలసంచిక యీనెలవెలువడులాగుసరియైన కట్టుదిట్టములు చేసుకొని యున్నను నెక్కడికిబోయెదు పెద్దమ్మా యనిన తోడనే వచ్చితినన్న చందమున పూర్వవత్సర మర్యాదయే తటస్థించినదయ్యె ఇందుకు కారణము స్వీయముద్రాయంత్రము లేకపోవుటయే జనవరిసంచిక జూచినతోడనే ఫిబ్రవరికి మేటరువ్రాసి పైకముతోసహా పంపబడి యున్నను తత్సమయమునకు గాకితము వాణిప్రెస్సులో తయారు లేక చన్నపట్టణమునకు వ్రాసి తెప్పించిన మీదట రమ్మని చెప్పిపంపిరి యింతలో మార్చి నెలకూడ సంప్రాప్తమయ్యె రెండుసంచికలును తయారుచేయించ యత్నించుసరికి ప్రెస్సాక్టు ననుసరి కొత్తరూల్సు లేర్పడుటయు దదవలోకనానంతరముననగాని యేపనియుంజేయ దోచదయ్యె. అటుతరి [illegible]

యువగాహనజేసుకొని పుష్యబహుళ చతుర్థీ స్థిరవాసరమున జనించిన మదీయసూనునకు సకాలమునకేను స్వదేశమున లేకునికిని ఫాల్గుణ బహుళసప్తమీ స్థిరవాసరమున నామకరణాదికము బహుసుహృత్ బంధు భూసురాహ్వానపురస్సరంబుగా నెరవేర్చుకొనునప్పటికింత కాలయాపనంబయ్యెఁగావున క్షమింప బ్రార్థితులు దైవికమున కన్యథా చేయు నెవరికిందరముకాదు కానినాయత్నమునమాత్రముముందుసంచికలు సకాలముననే యందఁ చేయ యోజింతును ప్రథమసంపుటము ఒకటవసంచికలో నఘశాలప్రహసనమని రెండుపేజీలువ్రాయఁబడియుండెగాని తదాది కొన్ని హేతువులచే నింతవరకును తరువాయి గ్రంథము ప్రచురింపబడదయ్యె యిప్పుడు మూడవపేజీ మొదలుకొని మొదటిఫారమునకుపూర్తి యీయఘశాలప్రహసనము ప్రచురింపించుచుజనుత్కారమంజరియనుమరియొక ప్రాచీనగ్రంథముగూడ ప్రారంభించి యథాపూర్వము గాకంసవధ వీరభాగవతములతో పత్రికనలంకరింపజేసితిని కొంతమందిచదువరులు పూర్వము రాఘవపాండవీయము గచ్ఛద్వ్యాఖ్యగలదై యెల్లరులకును దెలుసుకొనదుష్కరమగుచున్నదికావున దానికిసుబోధముగ బ్రతిపదటీక వ్రాయుమనికోరియుండిరి వారికోర్కెదీర్చి దీనఁబ్రచురింపించ దలచియున్నను నీకారణములచే నవకాశములేకయు దద్గ్రంథముదొరుకమియు నింతవరకకార్యము నెరవేరదయ్యె తద్గ్రంథ పిపఠిషులగు జనులు తమవద్ద ప్రాచీనప్రతి యుండిపంపినచో నాశక్తికొలది యాకార్యమునకు యత్నింతును.

వ్యాజ్య వృత్తాంతము.

పునస్సంప్రోక్షణ ఖర్చులకుగానుకంసాలులపై దేబడినరసరావుపేట డిస్ట్రిక్టుమునసఫుకోర్టులో నిల్వయున్న యీపూర్వపు వ్యాజ్యము మరల జూ॥ 14 వ తేదీ విచారణవాయిదాయయియున్నది.

ఆంధ్రభారతి.

ఇది యొక సచిత్రమాసపత్రిక ప్రతిమాసారంభమునఁ బ్రకాశితమగుచుండును ఈపత్రిక **1-2** సంచికలు మాకార్యస్థానమలంకరించినవి ఇందుధార్మిక సామాజిక ఐతిహాసిక వైజ్ఞానికాది జ్ఞానాభివృద్ధికరములగు వ్యాసములు హృదయంగములుగను చిత్తసంస్కారములుగను మేధానిధులచేఁ వ్రాయఁబడుచుండును మహాపురుషుల యొక్కయు శిల్పనిర్మాణములయొక్కయుఁ జిత్రపటములుఁ విరివిగా ప్రకటింపఁబడుచుండును ఇదివరకిట్టిపత్రిక యాంధ్రమండలమునందు వెలువడియుండలేదు ఈనూతనప్రయత్నమును భాషాభిమానులెల్ల మనసా మోదించి సర్వవిధముల ప్రోత్సాహింప ప్రార్థితులు ఈపత్రికకు సంవత్సరమునకు చందా రు 4-0-0లు అర్ధసంవత్సరమునకు రు2-4-0 కావలసినవారు ఎడిటరు ఆంధ్రభారతి అయ్యంకి వెంకటరమణయ్యగారు (మచిలీపట్నం) అనివ్రాసుకొనవచ్చును

"ఆంధ్రపత్రిక"

ఇది బొంబాయిలోఁ బ్రతిబుధవారము ముద్రితమై ప్రకటింపబడు వారపత్రిక ఇందుస్వదేశవిషయములు రాజకీయవర్తమానములు జ్ఞానబోధకములగు నుపన్యాసములువిద్యావిషయములుహిందూదేశమందలి తదితరదేశమందలి వార్తలు రసవంతములగు దేశాభిమానమును బోధించుకథలు నవలలు చరిత్రలుమున్నగు పెక్కువిషయములు పండితపామరులకెల్లను సుబోధకముగా నుండునటుల సులభశైలిని వ్రాయబడుచున్నవి. యిది 2 సంవత్సరములనుండి ప్రతివారము తప్పక వెలువడుచున్నది ఇది వెలువడినది మొదలు ప్రతివారము మాకార్యస్థానమలంకరించుచున్నది వలయువారు ఈక్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

,,ఆంధ్రపత్రికాధిపతిగారు ,,

16 ఓకు లేను పోర్టు ,,బొంబాయి''

ఆర్యవైశ్య

ఇదివైశ్యధర్మముల బోధించుచు వైశ్యుల సత్కర్మానుష్ఠాన పరుల జేయఁ శ్రమపడుచుండెడి యొకపక్షపత్రిక దీనియందుఁ దద్వై శ్యధర్మములేకాక దేశవృత్తాంతములు సంఘసంస్కరణాలుమున్నగు నవిప్రకటింపబడు చుండుటచే నొకవైశ్యులకేగాక సకలజనులకును సమాదరణీయమైయుండును దీనిచందా సంవత్సరమునకు 1-8-0 వలయువారు శనగపల్లిరామస్వామి గుప్త గుంటూరు అనివ్రాయవ లెను ఇదిప్రతిపక్షమును మాకార్యస్థానమలంకరించుచునేయున్నది.

వైశ్య.

ఇదియు గుంటూరులోనై శ్యధర్మములఁ బ్రకటించుటకేర్పడి యార్యవైశ్యమార్గము ననుసరించినదే ప్రథమమిదియే ప్రచురింపబ డుచుండఁ బిదపఁ గొన్నిమార్పులతో నార్యవైశ్య వెల్వడినది ఇది యు నభినవసరస్వతి నాదరించుచునేయున్నది

ప్రబోధిని

ఇదికంసాలులచే దుగ్గిరాలలోఁ బ్రచురింపఁబడును దీనిసేవల ము వారికనుకూలములైనయంశములు వ్రాయబడుచు వారిసర్వో త్కృష్టతయే తెలుపఁబడును ఇందలిముఖ్యాంశము వారిసర్వోత్కృ ష్టతయె యైయున్నపుడు బ్రాహ్మణాదుల తిరస్కారముండునని వేరెచెప్పననవసరము కొన్నిగ్రంథములుకూడఁ బ్రచురింపబడునుగా నియవియును జాలవరకు వారిమహిమను దెలుపునవి గానేయుండు ను ఇంతవరకు నీప్రబోధినికూడ మాకార్యాలయ మలంకరించుచునే యున్నది.

నాగేశలింగము॥ మనలోకి పెద్దోటంట సెలవిచ్చినాయనటోరు ఆయన పె
త్తనం పనితనంలో అగుపర్చాలె నాతో పెద్దబాడి
చెతీసుకొని నాల్గుతుమ్మ పూటీ ముద్దులు సెక్కమ
ను ఒక్కబిర్రున ఆయన పెద్దోడితనం (కోపముతో)
మొనగాడితనం కానొస్తది (నోటిలోని ఆరినచుట్టనే
లరాచి దాచుకొనును)

మల్లయ్య॥ మననాగేసలింగం సెప్పినమాటా తో సెయ్యాల్సిందికాదు

పేరలింగం॥ (పండ్లుపటపటకొరుకుచు) ఆశార్లు ఆశార్లు లింగంకాదు

మల్ల॥ నోరుజారొచ్చింది సభోరు శమిచ్చాలె

నాగేశలిం॥ పూస్తాఉండండి యింకా యెన్నెన్ని పలుకులొస్తాయొ మ
నోంళ్లు నల్గురు సేరి తేయాడపోగసూర్తది అందుకనే కం
సాలియింట్లో పెండ్లికి యింటినిండా పొయిలేననేది

పేరలిం॥ మల్లయ్యాశార్లగారూ మీరుఇంతటినుంచి ఆశార్లుఅనిపిలి
స్తేనే మర్యాదగాఉంటదికాని యీతీరుగా లింగాలు భత్తు
లు అనిపిలుసుకునేవాడుక బొత్తుగా మరిసిపోవాలెనుమండీ
మననాగాశార్లగారికి మీరుపిల్సినపిల్పువల్ల కోపమొచ్చినది

నాగే॥ పేరాశార్లగారూ నాదేందిలేండి నాకోపమెంత నేనెంత మా
ప్రొడిఅబిప్రాయంమీరు ఘరిచ్చారా నన్నెత్తిపొడుస్తుండ
డు నేనింతసూత్రంకనుక్కోలేకుండానసుకుండాడేమొ మొ
న్న నావంతుకాపులకు కమ్మరంపనితగ్గిలి తనకొలిమికాడికె
ల్లి కర్రులుసరిపిచ్చాన్ను అదియిప్పుడె త్తిపొడుస్తుండాడు నా

కుకమ్మరంశాతగాదనిమెగతాళిసేస్తుండాడు ఇంతలోఉండది మీరుఘురిస్తాఉండండీ

మ॥ పారాశార్లగారూ మీరుఇంటున్నారుగద తానుశేబాడిసెసెక్కరాదని నన్నెగతాళిసేసిందిపోయి నేనాతణ్నెగతాలిసేసినానంట మాతాతభమర్రాబత్తుడు ఆఅ భమరాశార్లు మా నాయనజాలాబత్తుడు ఆఅ జాలాశార్లు సిల్పికారులు యాడరతాలపనితగిలినా యిండ్లపనితగిలినా వారుకట్టినరతాలు లోగిండ్లు. ఈపాంతాలపేరువడ్డపనోండ్లు. మాయింటపనోడితసంపడిచచ్చింది తనపనితనం నాపనితనం బైటబడాల్సిందే క్రుసరసశాతగాని యీబింకాలెందుకు రేపటినుంచిలగుపడ్తది యెవరెవరికపనోడితనం (లేవబోవును)

కోటి॥ తాలండి ఆగండి ఇద్దరిపనితనాలూ బాగానేఉండయి (తనచేతికట్టడపుంగరముతీసి)దీనిపనితనంచూడండి ఇదిశాతాళనూ కుందనమూ కట్టడమూ. దీనిలోనిరాయి పుష్పరాగమూ వైకాంతమూ రవ్వా.దీనిధరకట్టండి మజూరియెంత పనితనంపసందుసూడండి ఇదిగానిపనోడితనం కొయ్యలుసెక్కటం క్రుసరన్నటం లేవలేనిముసలోడిపని ఇవాకపనోడితనాలా

మ॥ ఏదీసూతాము (ఉంగరముదీసుకొనిచూచి) ఇదేమంతఅందముగాలుండది కుందనమూకాదు కట్టడం రాయిపుష్యరాగం కామ వైకాంతమె కానుబంగారంఉంటదా (అనిమెగరవేసి) అరకాసుంటది ధరకట్టెదేంది తెల్పిందే (అనితనచేతికుందనప్పుంగరముదీసి) దీనిదరకట్టండి

పేర॥ (తనలో) ఆహా రానురాను వీరు తమతమపనితనా లెల్లడిసేసుకోవటంలో దేహాలుమరిసి పస్తుతకార్యానికిభంగంగలి

గేంత రోసాయేశంతోఉన్నారు కాబట్టి మంచిమాటలచేమరం లింపకున్న శౌర్యబంగమన్రను (ప్రకాశం) ఆయ్యా యిశ్వ బ్బాహ్మణోత్తములారా నామనయాలకిచ్చి నన్నుచమించి ముందుకావల్సినపని ఆలోసిచ్చండి మన్లోమనమే యెల్లడిచేసుకున్న యిన్నోరునవ్వరూ ఇశ్వబ్రహ్మచేతసృట్టించబడిన మన కులమోరిలో తెలివితక్కువారెవరు మనము లోకులకెంతపుపకారంసేస్తున్నది కానలేక నోటికొచ్చినట్లుఆచ్చేపించుతారుమనలో చిల్పికారులు చిల్పిశాస్త్రంసక్కగాపారసూసి లోగిళ్లుకట్టిఅమిర్చియివ్వకపోయినయడల యీజనం అడవులపాలై చెట్లపాలై అల్లాడేవాళ్లేగద యింకాయీకాపులుకుయేగసాయంకోరముట్లు నాగలి మేడి గుంటుగ జడ్డిగఫుపిడత కాడి కర్రు మనమమిరిచియిచ్చినకారణమునునేగదామిడక గలిగినది ఇంకా కంచరం కమ్మరం కుందనం కట్టడం వెండి బంగారు నగలనక్కీ పనులు వొకపనివాణ్ణిమించి మరివక పనివాడు సాదాపనులలో బుల్లాకీలు ముక్కుపుడకలు చిత్రచిత్రపనులు మనవాళ్లుగదాచెయ్యడం ఇంతెందుకు వివాగాలకుమంగళచూత్రం మనవాల్లుచెయ్యకపోతే సెల్లిల్లే ముండమొయ్యాల్సిందేఇంతలోవుండది అందరిబతుకు వారు మిడికేమిడుకులెందో నిముసంలోకానొస్తది

నాగే॥ పారాశార్లుగారూ మీరుసదిమంది మెచ్చెవాక్యాలు సెలవిచ్చారు.

కోటి॥ పారాశార్లుగారుచెలువిచ్చినవాక్యాలు శానాబాగుండయి మనమందరం వొప్పుకోవాల్సిందే

మ॥ పారాశార్లుగారూ - మీరుచాత్రాలుసదివినోరు - వేదం

సదివినోరు - భామ్మలుఎగతాళిసేస్తావుంటే మాకూ రోసం గానేవుండది - వాళ్ళపుటమార్చాల్సిందే.

పే॥ ఛాత్రం యిసయంలో మనకు నిరర్ధక చాత్తుర్లగారుండలే ఆ యననోరు తెరిస్తె అంతాచాత్రమే అస్సలు యిసబ్బమ్మలు మనకులమేకదా భామ్మలంటేయెవరు యిస్సభ్భామ్మలముమ నమేకద పౌరుసేయబ్బామలంటే మనమేగద.

నాగే॥ చాత్రాలుసదివినోరు ఏదంసదివినోరు గుట్టు తెలిసినోరు భంమ్మగారితత్త్వాలుసదివినోరు మనలోమట్టుకులేకుండావుం డారా భామ్మలంటేయేపాటి మనకంటేయెక్కువమొనగాం డ్లాయెట్లా పోతులూరివారికాలజ్ఞానం భమ్మంగారితత్వా లు మాభమరాంబసదువుతావుంటేభామ్మలంతాఆలకిచ్చేవా ల్లు బదులుచెప్పలేక యికిలిచ్చే బాపన్నాయాల్లసదువెంత నా కు తెలియకుండదారెట్లా మనచాత్తుర్లగారంటుండారే ఆ యన భమ్మంగారంతోడేనా అంతజ్ఞానంవుండదా యీరిస మాదేడ భమ్మంగారిశిశువులేనా యీరుకూడ.

పే॥ మనకులంలో యీ బూదిగుదరాచ్చదారులై నిత్యత్రికాలసం ధావందన అగ్గిరిగోత్ర వేదాద్దయన సత్కర్మనిరతులై సం చ్కృతాంద్రఉబయబాసలపరిపూర్ణజ్ఞానంగలిగియగ్గియాగా దికతువులువివాగోపనయనాలు సకలాగాసదువుకునిసాచ్చా త్తుసాంభశివుడే యీనిరర్ధకచాత్తుర్లగారు మనకులంలో ఆ శారమంతుల్లో యింతోడుపుట్టబోడు భామ్మలపాలిటికిపతి గామంలోసిమ్మమై భామ్మలపొట్టల్లోనున్న యేదాలు చా త్రాలు పగలగొట్టి మనయిస్సబ్బామ్మణులేభామ్మణులు

పౌరుసేయభ్రామ్మణోకులనిభ్రామ్మణులనుంచి వేఘాలుతీసి మన
కుభ్రామ్మణోకంతాపటంచేయించి ఆరివల్లమనకుప్రూజలుచే
యిఁచ యెనక యిరణ్యాచ్చుడిపొట్టసీల్చి ప్రగలాదునిరచ్చిం
చినట్టివరహావతారమోలె వదబట్టి భ్రామ్మలనుపతిగామం
లోవరహావతార్మై భ్రామ్మలపురుగేరయెతికియెతికినాశనం
చేయబుట్టినఅవతారపురుసుడుసాచ్చాత్తు

నాగే। పారాశార్లగారూ తెలియకఅడుగుతుండా యేదాలు చా
స్త్రాలు పురాండాలు బామ్మలకాడవుండేయివదలకొట్రరం
టుండారే ఆయేదాలు చాస్త్రాలు పురాండాలు శాతాళ
మా పోతా పుక్కా యినుమా కంచా యిత్తడా మనకా
డఉన్నకోరముల్లెంటూంటివి సమ్మెట సుత్తి కారు నీరుకారు
కొలిమిలోబెట్టి జిర్రకాకరానిచ్చి పెద్దసమ్మెటేటున నాల్గుపీ
కులుపీకితే యీచాస్త్రాలు యీవేదాలు మనంచెప్పినట్టుసా
గిరావంటండీ సాగదీసి కమ్మెచ్చునలాగి బామ్మలవదబట్టా
ల్చిందే యింతకాడికొచ్చిందా బామ్మలపని కోరముల్లేడుం
డయి ఆసచ్చినోల్లకిఁ (దాచినచుట్టనుకుంపటిలోనినిప్పునునీరు
కారుతోఅందుకొనికాల్చును.)

నాగే॥ జాడిచ్చి అడగాల్చిందే బాపనపోరగాండ్లుమిట్టిపడుతుండారే
శేలకాడా సెట్లకాడా బహుయెగ్గాణంసాగిచ్చారు ఆళ్ళకు
మట్టుకు మహాలాపుజ్ఞాణంవుండదా మనబమ్మంగారికాలజ్ఞా
ణంకంటే వారిజ్ఞాణంయేపాటిలావు రోజూ ఒకకాలజ్ఞాణం
పైసలుఅవుతావుండదిమాయింట్లో ఇదిగానరాకుఁడారు ఈ
బిగువున కాలజ్ఞాణాలనాశనంచెయ్యాల్చిందే.

పే॥ బామ్మణోత్తములారా మీరుపట్టుదలతోపనిచేసి అంద
రూ ఏకపూనికతో అందరూఒకమాటమీద చాత్తుర్లుగా
రిమాటలునమ్మి పాతస్తానాలు బిల్లగోచీలు యీబూదిరేక

లు గుదరాచ్చ తావలాలు దరిచ్చి సాంభమూర్తో లెకూక్కోని తావలాలుతిప్పుతుంటే యీకొత్త బొమ్మణీకంజూచి పాత బొమ్మలంతాకండ్లుమండిసావరూ

శో॥ మండిసస్తారా మరీసస్తారా పేరాశార్ల గారూమనకొక పారసం దొచ్చి కూచోని మనకొంపముంచుతుంది అపాడుపీడమనకు ఏనాడుదాపరిచ్చిందో ఆపాడుపేరులేకుండావుంటే మనకులం మట్టికులంలేదు అయిఘుట్టినవాడిచేతనల్లా యేడుయీసాలు తక్కువంటూఅనిపిచ్చుకుంటూవుంటంనుంచి యీమనకులంపై కియెక్కిరాకుండుండది చాత్తుర్ల గానదీనియిసయమైవూరవూ రసాటింపించి గందాలుపారసూసి అమాటఅనకుండాచేసిస్తే ఈయనపాదాలకాడకొలువుచేస్తా ఆయనచెప్పినట్లాఆడతాం అట్లాచేపిచ్చలేరుగా

పే॥ అందుయిసయంలోనేగదా యీపయత్నాలన్నీ మీారునిరర్థకచాత్తుర్లగారుప్రా సేపత్రికలకుసందాదార్లుగావుండి అవితెప్పిచ్చుకొని పారసదివితిరా అన్నియిసయాలా మీాకుజ్ఞాణంకలుగును అనేకగందాలుసదివి నవిలిమింగినోడు బహులావుగంథంవుండదాయనకాడ

నా॥ పారాశార్లగారూ నిరర్థకచాత్తుర్లకాడవుండ ఆలావుదిని నాకు దెప్పిచ్చండి పారజూచి పొరసందురాకుండా మందళపాళంస మంగాజూచి చెక్కసరిపుచ్చి దిగ్గొట్టి మూలమట్టానికినిదానంజూచుకొనిక యివారంతోవర్చి తిరుగుడులోయేసిబిగిచ్చి మెలిలేకుండాచిత్రికపట్టి సట్టందిగ్గొట్టి నాపనోడితనంచూపిచ్చి దర్వాబాచేసి నక్కీచెక్కి సింబద్వారంజేసినిలబెట్టి అప్పుడుయేడుపీసాలుతక్కువనేపోకిరినాయాల్లు సాకీ లేకీ మాల మాదిగె కాపా కమ్మ రెడ్డి బల్జె కులాలోల్లంనోటిమీాదగొట్టిస్తా అప్పుడుగాని యీాల్లరోగంకుదరదు అందాకా అంటానేవుంటారు టక్కరునాయాల్లు.

ప్రతి-2.

వత్సలనీతిశతకము.

తే॥ శ్రీశుఁబరమాత్ము సద్భక్తచిత్తవాసు
నర్కశతభాసు సురపోషు నఘవినాశు
సుగుణగణయుతు మునిజనస్తుత్యు నిత్యు
ననయముసుగొల్చి సౌఖ్యంబులందు వత్స 1

తే॥ వేకువను లేచి బరమాత్మ వినుతిఁ జేసి
గలయఁబలుదోమి శుభ్రమౌవలువలునిచి
బొట్టుబెట్టుక బడికివేపోయి చదువు
భక్తితోఁ జుత నొజ్జలపజ్జ వత్స॥ 2

తే॥ పుస్తకములన్ని బాగుగాఁబొత్తిఁబెట్టి
దిక్కులనుజూడకుండ నీదీటుబాల
కులతోవల్లించి పాఠముల్ కొందరవ్వి
దెలియనడిగినఁ జెప్పగావలయు వత్స॥ 3

తే॥ నీకుగల్గినవిద్యకే నిక్కియొరుల
నపహసించకు దాన విద్యయునశించు
గర్వమెవ్వరికిని గార్యకారికాదు
సాంతముగ శాంతియుతుఁడవై చదువు వత్స॥ 4

తే॥ ఒరులకలములు బలపములూరకైనఁ
దీయఁదగ దవి దొరికినఁ దెచ్చివారి
పరముఁజేయఁగవలె దొంగపనులనభ్య
సింపఁగొంపలు ముంపఁగాఁజేయువత్స॥ 5

ఆ॥ చిన్ననాడు అభ్యసించినవిద్యకు
తఱుగులేదు పెద్దతనమునందు
జదువుపట్టుబడదు వెదురుపెద్దదియైన
వంచనెవరికైన వశమె వత్స॥ 6

ఆ॥ పెద్దలయినవారు బిలచిచెప్పినమాటఁ

దోసివేయరాదు తోచినటుల
బహులుజెప్పి నీతిపథమభ్యసించిన
భక్తితోడ వినగవలెను వత్స 7
ఆ॥ జూదమాడువారి సురఁద్రాగువారిని
రంకువారి నెపుడుబొంకువారి
మంకువారి దొంగమనుజులతోఁబొత్తు
దనరువారి విడువఁదగును వత్స 8
ఆ॥ వేషధారితనము వేసుక నాటక
మాడువారిఁ జూడఁగూడదెపుడు
విద్యమీఁదబుద్ధి వీసమంతయు లేక
పాఠములను ద్రోయవలదు వత్స 9
ఆ॥ తీవగించి నిన్నుదిట్టినారని చెప్పు
వారిమాట వినగవలదు నిజము
నిమ్మళముగఁగనఁగ నేర్పొప్పు భువిలోనఁ
దాల్మినెపుడు పూనఁదగును వత్స 10
ఆ॥ చాడిఁజెప్పువారి సరసకుఁజేరకు
మెచ్చుకొరకు నొరుల మీద నేర
మించుకైన మోపనిచ్చగల్గిననిన్ను
నమ్మరనుచుఁదెలిసి నడుపు వత్స 11
ఆ॥ తోడివారి తెలివి తుల్లతూగుచునుండ
నోర్వలేనిరీతి నుండవలదు
శక్తికొలఁదినీవుఁజదివి వారలతోడ
సమతఁబూన మెచ్చఁజనును వత్స 12
ఆ॥ విద్యగల్గువారు వేంచేసియున్నచో
భక్తితోడవారి పజ్జఁజేరి
నీవునేర్చుకొనెడి నీతిమార్గములున్న
బోధపరుచుకొనుట బుద్ధి వత్స 13
ఆ॥ ఇచ్చకంపుమాట లిచ్చధీరఁగనాడి

కార్యకారి జనుల కన్నుకలఁగి
మెలఁగిన న్యాయపథము మీఱఁగూడదు మతిఁ
దెలిసి లోభమునెట్టఁదిగకు వత్స

ఆ॥ బలము గలుగువాఁడు పయికివచ్చినయంత
వంగియున్న బాగు వసుమతిని
నేలవచ్చునప్పు డిలను వల్లినతీగె
సెడదు నిల్చు చెట్టు సెడును వత్స 14

ఆ॥ తోఁడివారిధనము తుల్లదూఁగుచునున్న
నీవువారివిద్య హెచ్చియున్న
దానవోర్వలేనితనము గల్గినబాగు
పడవు మంచినడతనలయు వత్స 15

ఆ॥ నిన్ను మించువిద్య నేర్చువారలఁ గూడి
చదువుచున్నఁ దప్పు లోనవకుండు
మొద్దువారిఁజేరి ప్రొద్దుబుచ్చిన దెబ్బ
లోనవుఁగానఁ దెలసియుండు వత్స 16

తే॥ పాఠములువచ్చుదాఁక నేఁపనికిఁబోక
వల్లెవేయు ముపాధ్యాయుఁ డుల్లసిల్లు
బడికిఁబోయెదితరి దడవిడిగఁ జదువ
ఫలము లేదని తెలియఁగావలయు వత్స 17

ఆ॥ నీతిలేనిబొక్కఁ జేతఁబుట్టఁగరాదు
బంధుబూతులనోటఁ బలుకరాదు
పండితులనుజూచి పరిహసింపఁగరాదు
రద్దిపనులఁ జేయరాదు వత్స 18

ఆ॥ మనపరీక్ష కెక్కు దినములున్న దటంచు
నప్పుడుచదువ వచ్చుననుచునున్న
విత్తనములు చేలనేసినతోడనే
పంటఁగోసినంత ఫలము వత్స 16

తే॥ టక్కరులనుగూడి టాటోటుమాటలఁ

బాొద్దుబుచ్చఁజెడుగు బుద్ధులబ్బు
విధికృతంపుపాఠవితతిఁగ్రుంగిన దెబ్బ
లలరనవ్వుచుండుటగును వత్స॥ 20

తే॥ పశువులను వెంబడించుక పరుగులిడఁగ
రాదు గోడలదూకంగ రాదు తనకు
హానికలిగెడియాటల నాడరాదు
సెలవుదినముల యందైనఁ జెడుగు వత్స 21

ఆ॥ ముంగమూసిపలెను మునమునలాడఁగా
పలదు కలహమాడవలవ దోఱులఁ
గాంచివెక్కిరించికకవికయంచును
నవ్వులాడవలదురవ్వ వత్స॥ 22

ఆ॥ నీటదిగఁగరాదు నిప్పుతోఁజెల్లాట
లాడరాదు దీపమంటరాదు
క్రూరజంతువులను జేరంగఁగూడదు
ముప్పుగలుగుదాన మొనసి వత్స 23

తే॥ కష్టపడిచదువఁగా నెల్లకాలమందు
సౌఖ్యదాయకమైయుండు సన్నుతులకు
నాల్గురోజులుచదువ నందమునులేదు
రాతిఋసుములవ్రాతలభాతి వత్స 24

ఆ॥ మూర్ఖుఁడైనవాఁడు మొప్పెమాటలువల్కు
నలుగరాదు తెలివిగలుగువారు
పోట్లపశువునెరిగి ముందుకుబోయిన
హానిజెందువిధము యగును వత్స 25

ఆ॥ తెలివిగలిగియమిత ధీమంతులగువాఁడు
జడియుచుండు రపయశంబునకును
గాయుపూయుచెట్టు గాలికివెరచును
మొద్దువెరవదెపుడు భువినివత్స 26

ఆ॥ సెలవుదినములందు బలుశ్రద్ధతోడుతఁ
గ్రొత్తపాఠములనురూఢిఁజేసి
వెనుకపాఠములను విడువఁగూడదుకాన
వల్లెవేయుచుండవలెను వత్స 27

తే॥ దురితులనుగూడి స్నేహంబునెరపఁజేసి
వారియనుమతిచొప్పున వసుధ మెలగి
జనములందరబాధించుజనునిఁగాంచి
కోవిదులునిందఁజేతురుకోరి వత్స 28

తే॥ స్కూలుమాస్టరుజెప్పెడిసువచనముల
విని తదుల్లంఘనముఁజేయఁజన దిట్లు
చేయువారికివారనిచెట్టగలుగు
శారదాదేవిదూరమైచనును వత్స 29

ఆ॥ చదువులేనివాఁడు చక్కనివాఁడౌతఁ
బూజకర్హుఁడగునెరాజసభలఁ
బుడమిరూపుగల్గుమోదుగపుష్పంబు
నేరికైనఁగార్యకారె వత్స 30

ఆ॥ సుగుణుస్నేహమునను సుగుణంబువర్ధిల్లు
దురితుస్నేహమునను దొలగియుండు
వాననీరుచౌటఁబూనికతోఁబడ్డ
నుప్పునీరుగాదెయుర్వి వత్స 31

ఆ॥ మృదువులైనపల్కులెప్పుడుబల్కుడు
బిల్లవారియెడలబెరిమగలిగి
యుందురఖిలజనులు నుర్వియందునశుక
మరయమాననీయమయ్యె వత్స 32

ఆ॥ గొప్పవంశజుండుగుణహీనుఁడైయుండి
మెప్పులొందఁజాలడెప్పగిదిని
దావిలేనిపువుకుఁదగరూపమున్నను
నెవరుతాల్చఁజూతురిలను వత్స 33

ఆ॥ విద్యధనముఘనము విద్యయేబంధువు
విద్యహితుఁడు దండ్రి విపులకీర్తి
గానఁ గష్టమనక కడువడినీవిద్య
నభ్యసించమంచిదారి వత్స 34

తే॥ బాలురనుగూడ్చుకొనుచుఁ బాక్టీలుగట్టి
వాదులాడంగనే తెల్వి రాదుసుమ్ము
నీతిమతమును స్నేహంబునిజములందుఁ
గలిగివర్తిల్లఁగా మేలుగలుగు వత్స 35

తే॥ గుణముగలవానిఁజూచి దుర్గుణయుతుండు
నిందలొనరించుచుండుఁదా నీతివిడచి
వానిమాటనునమ్మనవచ్చుఁజేటు
తారతమ్యముఁజూడుముకోరి వత్స 36

తే॥ నవ్వటాలకునేని నన్యాయములగు
పలుకుఃనుబల్కు నిజములౌవాక్యములను
నమ్మరెవ్వరు నెటువంటినడతలున్నఁ
బాలలోవిషబిందు పీభాతి వత్స 37

తే॥ తల్లిదండ్రులయాజ్ఞలుతలధరించి
మించుభక్తినిభువిఁజరియించవలయు
దైవసములని విబుధులు తల్లిదండ్రు
లాజ్ఞలనుద్రోయవెరచెదరవని వత్స 39

తే॥ బల్లిముఁడనేనటంచును నెల్లవారిఁ
జెనకఁబోకుము నీకది జెట్టయగును
మున్నుబలయుతులెందరో పోవలేదె
కానశాంతంబుమనమునఁబూను వత్స 39

తే॥ ఎన్నికష్టములరుదెంచియున్నఁగాని
సత్యముఁద్యజియించరుసాధులవని
వారిత్రోవనెచనుచుంద్రుధీరమతులు
గానసత్యవ్రతంబునుబూను వత్స 40

చమత్కారమంజరి.

శా॥ శ్రీరామాధిపభోగ్యవస్తుకలనాసిద్ధప్రదీపంబు సం
సారాంభోనిధిగాఢసేతు వురుమోక్షశ్రీమృగాక్షీవశీ
కారాద్యౌషధ మాగమక్షితిజశాఖాచిత్రమై యొప్పు మా
శ్రీరామానుజదివ్యశాసనము వర్ధిల్లుం దిగంతంబులన్ 1

ఉ॥ శ్రీమహితాత్మహస్తనరసీజగతంబగు వెన్నచే మనః
కోమలరీతి జేతనులకుందగఁజూపి రటత్కటీతటీ
సీమ సువర్ణఘంటికలచేఁ బ్రకటంబుగఁజాటునట్టి నా
స్వామిని బాలకృష్ణుఁ గడుఁజక్కనిముద్దులతండ్రిఁ గొల్చెదన్ ॥ 2

సీ॥ మున్నహల్యాగౌతములకుఁ బెండ్లిఘటించి పిదప నజ్జానకిఁ బెండ్లిఁగూడి
మున్నె యాశబరి కింపుగ విందుఁగావించి చారువన్యఫలంబు లారగించి
మున్నె విభీషణుముదమొప్ప లంక నేలించి యయోధ్యఁ బాలించి మించి
మున్నె రావణునింటనున్న వేలుపుటాండ్రజడలు విప్పించి తా జడలు విప్పి
యిట్లు తనుగొల్చువారల కెల్ల మిగుల నాదరంబున బహుమానమాచరించు
రాజు భద్రాచలస్వామి రామచంద్రుఁ డొనర నాడెందమున నిండియుండుఁగాత॥ 3

శా॥ శ్రీరామానుజభాగినేయుఁడయి తచ్ఛ్రీభాష్యసింహాసనం
బారూఢింగృపచేలభించుఘనుఁ డాయంబారువంశంబు వి
స్తారంబొందజనించినట్టి వరదాచార్యాత్మజాతు న్నిశా
దూరీ వేంకటదేశికున్ సుగుణపాథోధిం బ్రశంసించెదన్॥ 4

శా॥ సారాహారసహోదరాచ్ఛనిజవాచాచాతురిన్ సంతతా

పారప్రీతివహించియున్ సుకవు లల్పస్వల్పసారా మద్వచ
స్సారస్యంబును జిత్తగింపుదు రజస్రస్వచ్ఛసత్పూర్ణవాః
పూరుండైన సముద్రుఁ డొల్లఁడె మదస్ఫూర్తిన్ నదీనీరముల్ ॥ 5

తే॥ పలుకులయొప్పున మృదుపదవర్ణరీతిఁ గలితగీతుల నవ్యైభగతుల భావ
వచనమాధురిభూషణరుచుల నాదుకవిత యలరించు రసికుల గలికిబోలె 6

చ॥ రసికుఁడు గాని యర్థమధురంబగు కావ్యకథీర భూరివా
గ్వ్యసర మెరుంగ నేరఁ డవివేకి యొకానొక కారణంబునన్
వెసఁజని రాజగేహమున విగ్రమపంజరకీరిఁ జూచి తా
పిస నెలతిగ్గదూడయని పిల్చెనుగొల్లఁడు జాతిభావతోన్ 7

ఉ॥ ఖ్యాతిగ నర్థభక్తమగు నర్థముఁ గైకొను నాకవీంద్రులన్
జాతులిమీర నిట్టనుచు సన్నుతు లేనొనరింతు నారు క
ట్టా తెలియంగ బుద్ధిని బిడాలసమానగుణాఢ్యు లెంచ వి
శ్వాసములిత్వబాహు లరయంగ సదా పవిశేషవృత్తులన్ ॥ 8

సీ॥ మిన్నందనెన్నడు పాలమున్నీటి తరగతో తూగుటయ్యెలలూగనూగువాఁడు
గిరిఁ దరిఁజేసి యూశరధివధించి సంధిలు సుధారసము సాధించువాఁడు
చెంచుచైదువసమర్పించుఫలంబులు మించు వేడుక నారగించువాఁడు
గద్దరియై పసిగాపు పెద్దలయిండ్లఁ గలుగు క్రొవ్వెన్న ద్రుచ్చిలినవాఁడు
గొనబుచీటిగొల్లెతల మోవిఁగ్రోలువాఁడు చేరి రసికత మీరంగఁ జిత్తగించు
నభినవాకల్పభావణానల్పరుచిర మచ్చమత్కారమంజరీమధురిమములు 9

వ॥ ఇవ్విధంబున నిష్టదేవతావందనాదికావ్యముఖప్రసంగంబు సాంగంబుగా నొనరించి 10

క॥ అత్యుత్కృష్ణబ్రహ్మాక టాక్షోదతరసిక పరిష్కదా హాకృతిసం
ధుక్షితవనవనకపనా డత్తుఁడ సింహాద్రివెంకటాఖ్యాకుఁడన్ ॥ 11

మ॥ వనజాతాంబుదజాయమానకరుణావర్షంబులం బుట్టు చే
తనసస్యాళికి దృష్టికుండలయి యాత్మఖ్యాతి సందోహముల్
దనర న్గోపురమంచ మెక్కి చరమూర్ధవ్యక్తియ న్నేక నే
చిన త్రైట్శఖులదోలు మాయతిపతిన్ సేవించెదన్ వెండియున్ 12

ఉ॥ నం బెరుమాళ్ళ చిత్తము కనాఁడు ప్రసన్నతఁ జేసి యాత్మపా
దాంబుజదాసదాసులకు నందఁగ జేసి ఘనమైన మోక్షసౌ
ఖ్యంబు లభించఁగా వరముఁ గాంచిన మాయతిచంద్రుఁ బోల లో
కంబులలోఁ గలండె యుపకారుఁడటంచుఁ దలంచి వేడ్కతోన్. 13

కం॥ భాసురనిజపదకిసలయ దాసమనస్స్వామిశత్రిత్రాపవిమాలో
ద్వాసైకఫలకతాళం కస్యాసన్నశకరత్రిదండికాభరణునకున్ 14

కం॥ అక్షీతటాంకవినిర్గళ దక్షయుని ప్రాకారణాకపదయాతెటనీసం
ధుక్షితఫేనశ్రేణిన దృక్షుణిఖ్యోర్ధ్వపుండ్రదీప్తాస్యునకున్ 15

కం॥ దండప్రణామద్వాసా ఖండానందాశ్రుపటలకణగణాలీలా
మండితపదనఖరోచిస్మ దలఖండితమన స్తమఃపటలునకున్

కం॥ ధృతిమతికి విబుధరచిత స్తుతితతికి నజన్యవాక్యచూడౌషవ్యా
కృతిరతికి దుర్మగమదా హృతికృతికిని లక్ష్మణాఖ్యుఁడగు యతిపతికిన్ 17

వ॥ అంకితంబై కైంకర్యరూపంబుగా నారచింపఁబూనిన మహాప్రబంధంబునకుఁ గథా
క్రమం బెట్టిదనిన

ఉ॥ ద్వారకయన్ పురీవర ముదంచితకాంచనరత్నకీలిత
ద్వారకవాట మంశుకజవాతనిరుద్ధ నభశ్చరస్మరు
ద్వారకనద్ధ్వజవ్రజ మధఃకృతశౌరిపురీసురీతిభృ
ద్వారకలంకబింబ మధివార్నిధిఁ జొప్పడియొప్పు నెప్పుడున్ 19

చం॥ తరమె నుతింపఁబూనగను దత్పుటభేదనవాసిభాసి భూ
సురకులవర్యులెల్ల నతిచోద్యపవిత్రచరిత్రు లెట్లనన్
సారదిని జాతువేదులను సూరులు నయ్యు సహస్రశంబుఁ దా
ల్చిరి జనలోకతోషకసుశీతలగోవిభవాభిరామ్యముల్ 20

చం॥ హరిపాకారి సహాసనసుఁడనలుం డాసౌరి ప్రేతేశుఁ డా

శరదూనాంబకశిష్యుడెంతయు నరస్వన్నాయకుండప్రభున్
గయనాయ్యాయువునాగభుగ్నుడునగై కావాసివిత్తేశుఁడా
హంకుడుందాగురియానెఖండపరశుండౌ నండు తద్బాహుజుల్ 21

ఉ॥ వేలబడిన్ వణిగ్విపణివీథుల హాటకతారరాసు లా
భీలపతాకలన్ భిదురభృద్ధురవస్థభజించి యాత్మతు
ల్యాలఘుసౌధవీథికలయందుల గాగెడునంకురత్ప్రత
త్రాళివిళత్సుమేరుగిరిశాద్రికిశోరములట్లు చెన్నగున్॥ 22

స్రగ్ధర

తమసంగీతప్రభేదోద్గతినడరుపయోవంబులాద్రెల్లి యేత
త్క్రమముల్ హృష్టేచరాలద్బములయుపడు ముక్తామణుల్ శూద్రపూర్ణం
దుముఖుల్ చేల్గాయుచుం బొందుగనొడిసెలలన్ రువ్వ శేషంబు తద్గీ
తమునన్నీరై కుదుల్వాత్తఁగఁ బురిచెరుకుల్ తాము ముత్తెంబులీనున్ 23

వ॥ మగువత్త్పురిహేమసౌధముల రమ్యస్ఫిరలీలావిధా
నగతిన్ దారలసాలభంజికలకిన్వర్ధంబుగాఁ జక్కబొ
ట్లుగఁ బెట్టం బదనియ్యఁ బిండిరపముల్గొన్నన్ నిశాచానిత
గ్గగనుండన్ హారశాంకుఁడయ్యె హరిణాంకుండఁ ద్రువర్ణభ్రమన్ 24

చ॥ కళలకు దేరుగండములు గండము లాశశిఖండలక్ష్మికి
త్యలఘుతరంగసంపదలకావళు ల్భావములు త్వలచ్చదో
జ్జ్వలతకుగోష్ఠు గోష్ఠు బిసవల్లిసముద్భవసౌకుమార్యకం
దళములకద్భుజల్ భుజలు తత్పురికన్నెలచెన్ను లెన్నఁగాన్ 25

చ॥ హరిపురిసాలముం గెలిచి యాతతతజ్జయలక్ష్మిఁ బూనికన్
బరిణయమాడు నేననిశుభస్థితితోఁ బొడవేగునంత ని
ర్భరగతితోఁ జరించు ధ్వజరాజిశశంబునుజూచి చూచితా
నరుఁగక యంతనిల్చినది యప్పురిగాటపుకోటయంతయున్ 26

క॥ పురమునఁ బోటుల్ మదులేర్పరచుచుఁ గొలనూలు గాఁగ బాటింతురు త
త్పరిసర పరిఘాంచలగత సరసీరుహనాళ మొకటి శక్యమె తెలచన్॥

చ॥ లలిఁదగ నప్పురింగలకొలంకులఁ గోకనదంబులొప్పఁ ద 27
ల్లలనలకన్నవల్ తమవిలాసస్సమృద్ధికి నోడి ఖ్యాతిచేఁ
జలమరి కన్నుమూయని ఝషప్రకరంబులకుం బ్రసన్నవీ
క్షలదము సేయుతామ్రమయ స్వాననపత్రికలౌ నహోయనన్ 28

చ॥ అతులితతద్బహిర్వన మయూరశిఖలీయఁ గీర స్వారికా
మితకలకంఠషట్పదసమృద్ధతనొప్పు నురుండు తాఁబర
శ్శతలలితాస్త్రిముల్చిగుడ సారెనధోతుజుఁ గెల్వఁ బూని యా
తతముగఁ బెట్టు ముట్టడివిధంబునఁ దోచు పరీతసాలమై 29

క॥ ఉచ్చైశ్శ్రవముగు తనపై విచ్చలవిడి నెక్కరాతు వృద్ధశ్రవుఁడై
హెచ్చైన వేల్పు తేజిని గచ్చుకొని హసించు వీటఁ గల్గు హయంబుల్ 30

సీ॥ వరకరంబుల సురవాహినిలో నున్న కుముదోరుపుండరీకములనొంచి
తతదీప్తి జితపుష్పదంతంబులై మీరి సాంజననిజవిగ్రహాతఁ జెలంగి
వాసిమీరఁగ మహావామన సుప్రతీకస్ఫూర్తిమించి నిక్కముగ నెసఁగి
యభ్రమువరమూర్తి నతిశయించుచు సార్వభౌమస్తుతంబులై పరిఢవిల్లి
యుండు మెండుగ శ్రీఖండమండితోరు గండమదగంధ బంధురకర్ణపవన

దత్తసురఘర్మజలశూన్యతాకదాప్రచారణములైన యవ్వీటివారణములు॥ 31

సీ॥ బలుబూటకఁపుఁదల్లి ప్రాణంబులుగ్గుగా నెమ్మితోఁ జిటిబొజ్జనిండఁ ద్రావి
పసితనాతనఁ బెట్టను నెరుదు కార్చుచుఁ గారంపు మందుగా నారగించి
వీచి తన్నగగొట్టు వెక్కసంబగుసుడిగాలి రక్కసుమీదఁ లాలియూఁచి
కాళియుండను చల్లగాలి మేతల రేని ఫణశిరంబునఁ గుప్పిగంతులురికి
యొనరు గోవర్ధనంబను నొక్కకొండ । బంతిగా నాడి యిభ్బంగి బాలలీల
లక్కజంబుగ సలిపినయట్టిదిట్ట । దేవకీసూనుఁడప్పగతిలక మేలు॥ 32

సీ॥ ఆరయ నతులన వారిజాతోరుగర్వనివారకాస్యాభిరాముఁడితఁడు
వాసినెన్నఁ సదావిలాసదృక్కరజాతవిజితానిమిష లోకవిభుఁడితండు
పరికింప భూలతాభంగవిస్ఫూర్తి నిరస్తాతనుమహాశరాసుఁడితఁడు
కనఁగఁ దారకజిత్ప్రకాశసంపన్న ఖరప్రభావుండు పేర్పడఁగ నీతఁ

డనుచుఁ బండితు లభ్రాంతమును సుధానగోత్రచిత్రపవిత్రవాగ్గుంభనముల
నాత్మసౌందర్యశౌర్యంబు లభినుతింపఁదనరె యాదవకులధురంధరుఁడతండు॥ 33

కం॥ సరసిజ శశి శిశిర శర చ్ఛరదు శరము లోడెఁ దద్యశమునకు ధైర్య
స్ఫురణకు నవియేయోడెను హరనుతగుణతేజమునకు నవియేయోడెన్ 34

తే॥ చిత్రకూటప్రకారమై చెలఁగుకతన పురము రామాభిరామమై పరగుచుండుఁ
జిత్రకూటప్రకారుఁడై చెలఁగుకతన హరియు రామాభిరాముఁడై యతిశయిల్లు॥ 35

వ॥ అంత

శా॥ నిద్రాఘూర్ణితసౌగబాలకము తన్నీరోరుధారామిళ
ద్భద్రశ్రీపరిలేపనిందనము విస్ఫారోష్ట నాట్యక్రియా
ముద్రాదేశిక మంబుసంప్లవకధామూలప్రవాహంబు శుం
భద్రామాపటుమానభంజనము హేమంతంబు గానంబడెన్॥ 37

శా॥ శీతోపద్రవసంకటప్రభవ శోచిష్కేశమూలక్షయా
పాతాశంకఁగలంగి విష్ణునిలుపంబారంగ లోకంబు దా
భీతప్రక్రియఁగప్పిపోవు మగలినొప్పెన్ ధూమరేఖోత్కరాం
చితాంగారకదంబపూరిత హసంతీన్యస్తహస్తాబ్జమై 38

చ॥ అల నిజభూరిహారము లొయారముతో మధుమాళికిచ్చి యో
రల ద్విజరాజు మెల్లనెకరంబులు సాచినమోముగంది యా
కులతఁ జెలంగుపద్మినులకున్ సిరులెంతయుదూరమయ్యె భూ
స్థలిని నపాత్రదాతలకు శాశ్వతమే రమణీయసంపదల్ 39

ఉ॥ అరసి కొలంకులందు జలజావళిఁ గానక తద్గవేషణా
పరతఁ జరించుచున్ విపులపంకజకోరకసారశంకచేఁ
బరువడి నేగుదెంచిన ప్రభాకరుభానునికంబకంబనా
గురుకుచసీమలందపుడు కుంకుమగంధ మలందిరంగనల్॥ 40

కం॥ చెలువగుజనహస్తంబుల వెలువడియొకచోటఁ దాశ్వంతముఁ డెన్
వలువగుసుడిగముఁజేసిన యులయిక సుఖనిద్రలొందు నంపముమీరన్॥ 41

వ॥ అప్పుడు హరి హరిణాక్షులుం దానును యథోచితక్రీడాలోలుండై యుండె మహోత్సవంబున

ఉ॥ అంతటఁ బండివచ్చుపనసైనదళంబులు రాలెఁ దన్వన
ప్రాంతములన్ ఫలంబిడు సమర్థతతో మధుమాసలక్ష్మి దా
నెంతయు వేడ్కరా నలమహీరుహదేవత పచ్చపట్టులన్
వింతలు గాఁ బదంబులకు వేగముతో మడఁగిచ్చు రంగునన్॥ 43

మ॥ చెలువారంగఁ బలాశభూజములు బూచెన్ మాన పౌఘుంబుతీ
త్కాళికారాజికిఁ జిల్కముక్కుల కభిఖ్యాతారతిమ్యక్రమం
బులు చర్చింపుచుఁ జిల్కలెంతయునఁదన్మూలంబు గాఁ బొంకమై
పొలుపొందెన్ ధరఁ గింశుకంబులనఁ దద్భూజంబులన్వర్థతన్॥ 44

తే॥ పత్రపుష్పఫలరససంపదలు వేడెదరణి నమ్మాకపుఁదుఘనతరుల నెల్లఁ
బత్రపుష్పఫలరససంపదలొసంగె ధరణి నమ్రాగపుఁదుఘనతరుల కెల్ల॥ 45

తే॥ పరఁగవిటపాళిఁగూడియు బహుపలాశ మయ్యు నెంతయుఁ బరకోశహారియయ్యు
భూజసంఘంబుస్సుమనోవిభుత్వమందె నహహ మాధవసేవ నిరర్థకముగునె॥ 46

సీ॥ ఘనతరాగాప్తిఁ గని నారదాభిఖ్యనడరించు విమలగాత్రాళులకును
శ్రుతియోగ్యవాగ్వైఖరులఁ జెలంగు సుసరసనవప్రియద్విజసంఘమునకు
మైచ్చైనవరసాలవృదులతో సద్గతిఁ దవిలి పక్కాడు నా శుకవితతులకు
మహిమహాలోకమంజులాస్యన్ఫూర్తిఁ గలయు వనాటులగణములకును
పందడిలు వేడుకబలు మాకంద వాహములు । తదాహారి భూరిసముజ్జ్వలప్ర
వాళము లభీష్టఫలములు నొలినొసగు నావసంతంబు రతిరాజుతీవి సెనఁగె॥ 47

కం॥ ఈరీతివసంతము నిజ । చారుతరవిజృంభణములు సలుపఁగ మతియుం
దారామసహోదరునకు । నారామవిహారవాంఛ యపుడుదయించెన్॥ 48

తే॥ మంజుమాకందమంజరీపుంజచర్వ । ణకిశోరకలకంఠనాదసరణి
నాలకించిన మరుఁడంతరంగరంగ । వసుధజెలరేగి పేరేలు వారికున్నె॥ 49

కం॥ నందకుమారుండపుడా । నందరసోద్వేలతరమనస్కుఁడగుచున్
బొందుగఁదనదేవేరుల । నందరఁ జను దెమ్ముటంచు నానతియిచ్చెన్॥ 50

వ॥ అప్పుడు

సీ॥ పరమేష్టి వారియు సౌభాగ్యసర్గాకృతి చొక్కమైనొప్పఁ జేర్చుక్క బెళక
గబ్బిచన్నక్కవల్ర చినసుకుమారబిసములు నా నరుల్ బిత్తరింపఁ
జినరఁగాఁజేరిన చిరిసవృజిగియునా ముగమైనముక్కరముత్తెమమరఁ

గను హేమవల్లికిఁ దాల్చిననీలంపుసెలగోలనాఁ వేణి చెల్వుమీఱ
నొక్కు కెంగేలఁ బాపటఁ జక్కనిదుచుఁ దనదుమంజీరఘులుఘులధ్వనికిఁ దానె
ప్రతిపదంబును గడునుల్కిపడుచు నేగు దెంచె రుక్మిణియనుసుదతీలలామ 51

కం॥ చొక్కపునడతోఁ దళుకుం । బుక్కాఘుమఘుమలుతట్టుపునుగుభుగల్ నల్
దిక్కులునిండఁగ నెంతయుఁ । జక్కని కాళిందియ నెడుజవ్వనివచ్చెన్॥ 52

చం॥ గమకఁపుటోరగొప్ప సిరిగందఁపుబొట్టును ముక్కుకమ్మియు
త్తెము మెడగండమ్ముం బఁలుకొత్తీవలచీరెయు వీడెముగ్ విలా
సముఁదుళుకించుకుందనఁపుసందిటి తాయతు లొప్ప సత్యనా
నమ రెడుప్రోడవచ్చె నరయన్ మెరయింపుచు గిల్కుమట్టియల్ 53

సీ॥ బారుగొప్పున నువ్వ సంపెంగవిరులు లోఁగడసిన ఖద్యోతగణముఁబోల
నుదుటఁ జన్నులబుటంబురుకునీలఁపుతాళి గిరులపై జలదాళిక్రియ నెసంగ
సన్నవల్వెము మేన జాలువాయనఁటి లేచిగురాకుపై మంచువగలనింపఁ
గనకభూమ్యగ్రస్థకస్తూరిరేఖ సింగిణిఘటించినకోల గేలిసేయఁ
జేతి చిల్కకుమాటలు చెప్పుకొనుచు ఘల్లుఘల్లను నిజపాదుకారవమునఁ
గుంజరంబులఁ జప్పటల్ గొట్టునడల తోడ నేతెంచె భద్రాఖ్యతోయజాక్షి॥ 54

సీ॥ నీలంబులైన పెన్నెరులజొంపము నుచితముగా సువర్ణయుక్తముగఁ జేసె
కంసారిచేపట్టుగల్గి ముక్తాఫలంబైన చన్గవఁ జంద్రమలరఁగూర్చి
యాలపుష్యరాగంబు లగుపాదనఖముల పరకర్బురార్తితోవతలన్నిల్పి
పద్మరాగంబులౌ పాదతలంబులఁ దగినకళ్యాణపత్రములఁబొదివి
జంభవిధ్వంసిమణిమయస్తంభజనిత తిమిర మీషద్వికసితచంద్రికఁ దోరంగ
నప్పుడేతెంచె మిత్రవిందాఖ్య నీలవేణి లీలావమిత శార్ఙ్గపాణి యగుచు 55

మ॥ చెలువైజాంబవతీవధూటి చనుదెంచెన్ వేడ్కతో నప్పుడు
జ్వలమంజీరయుగంబు మంజుతరఘోషంబొట గోపాలుఁడ
త్యలఘుప్రీతివహించకున్న గతభద్రశ్రీపదంబాటచే
నలకాళేయము చక్రి యున్నతనిజస్వాంతుండు గాకుండునే॥ 56

ఉ॥ ముక్కరముత్యమన్ మిగులమోహఁపుఁజుక్కనుగూడి వక్త్రమన్
రిక్కలరేడు గాంచిసవరించిన నామఁపుముద్దుకుర్రికన్
జొక్కపుబాహులన్ బసిడిసోగలఁగట్టినలాలిలీలతో
నక్కన వ్రేలుదాళి చెలువారఁగ వచ్చె దంతియంతటన్॥ 57

చం॥ తమచతురంగసైన్యములు దర్పముగల్గి తురంగలింపఁగా
బొమముడిచేతనే యమరపుంగవులందరు నోడిపారఁగాఁ
దమి మముఁబోటు లెప్పుడును ద్వత్పదమూలముదండ నుండఁగా
విమతుఁ డటన్నమాటయును విశ్వమునం దట సుప్రసిద్ధమా॥

దేవరవారు దురుపశ్రుతియని దేని నుదహరించిరో యది యేమియుం జేయ నేరదు.

కం॥ అడుగడుగునస్ఖలియించుచుఁ। జెడుమోహమువాతజడినచిత్తంబులచే
నుడిగడునుగోపజీవుల। కొడయఁడ యీశ్రీ లెప్పుడుండినపనియే॥ 29

మరియొకటి మనవిఁ జేసెద. ఏలినవారితోఁ బ్రకృతపుసంగతి నుదహరించితిఁగాని నీతిశాస్త్ర మింకొకవిధముగా నున్నయది. అదియును నాకర్ణించుచున్నాను.

చం॥ అరి బలహీనుఁడేయగుత నల్పుఁడటంచును పేక్ష సేయరా
దురుపన మొక్కనిప్పురన యోజ దహింపఁగఁజేయుఁ బెద్దదై
మరియును బిల్లి ముద్దుకొనిమంచిగఁగూర్చొను నిశ్చలాంగమై
తరియరుదెంచఁబట్టితినుఁదక్షణమెల్క మొగంబువెల్వడన్॥ 30

కాలవశమున లుగచెడియున్న పూర్వవిరోధులగుజనులు ప్రకృత మపకారముఁ జేయుటలేదని దగ్గఱఁదీయఁదగినవారుకారు. వృద్ధిగాగల వారికీవిధమునఁ బెద్దలు నీతిశాస్త్రముం జెప్పుచున్నవారు.

కం॥ ముడుచుకొని దేహమంతయు। నడిదంబునకేనిజడియ దనినిదాబేల్
నడిలేచు వానికిందగు। గడెవచ్చిననీతివిదుఁడు కాలాహివలెన్॥ అని

సర్వధా తమచే నపకారముచేయఁబడిన జనుల విశ్వసింపఁగూడదు. శత్రువుల సాధించుటయం దెప్పటికిని విశ్రాంతికూడదుకదా.

లయగ్రాహి.

పుట్టినది పుట్టినటెగిట్టును సహస్రకరుదట్టపుకరంబులను గొట్టబడిధ్వాంతం
బుట్టిబడినల్గడలఁ జుట్టుకొనుమాటికిని గిట్టిన పగిట్టినటె చెట్టతమ మట్టెన్
బుట్టకతమంబుడుగదట్టులయినప్పటికిఁ బట్టి పగఁదీచ్చుకొనకట్టె రవియుండం
దెట్టితరిశేని నని మట్టుపరుపంజనరుపుట్టెడువిరోధముగలట్టి రణధీరుల్॥ 32

కావున నిప్పుడవశ్యముగా శ్రీవారి కెనరినల్ల నేమిభయములేకపోయినను మీదికివచ్చినట్లెంచుకొని రెండవభ్యాసమాని యుండఁవలసినది.

చం॥ సుకముగ మంచుకొండగుహఁజొచ్చిపరుండును గ్రూరకేసరుల్
వికటఁపువింధ్యకాననమువీధిఁ బరుండును మత్తనాగముల్
ప్రకటరసాతలస్థుడయి బాగుగమోసెదు భూమిసర్వరా
జోకతరియుంబ్రమాదముగనుండరు పౌరుషభూషణుల్వెసన్॥ 33

కంసు—ఇదియంతయువాస్తవమే కాని ప్రచ్ఛన్న రూపమునవర్తిల్లెడి యీకపటదేవతలందరు నొక్కసారె యెట్లునిగ్రహయోగ్యులగుదురాయని విచారముఁజేయుచున్నవాఁడ.

అమా—(తడవు ఆలోచించి) రాజా!

ఆ॥ సురలబ్రతుకుదెరువు చూడంగయజ్ఞముల్ । యజ్ఞములు మహీసురాళిసొమ్ము
ధర్మమేకతంబు తన్మహీసురులకు । నమరులస్తమింతు రద్దిచెరచ। 34

ఈధర్మకర్మములెప్పుడు నశింపఁబడుచున్నవో సర్వప్రపంచకారణుండగు పదునొకండుశరీరములుగల విష్ణుదేవుఁడును నప్పుడేనశింపబడును.

తే॥ సత్యమావులు వేదముల్ శమముదమము ।
తపముక్రతువులు బ్రాహ్మణుల్ దయ తితిక్ష
శ్రద్ధయును జేరియేకమై చక్రపాణి
దివ్యదేదీప్యమానమౌ దేహమయ్యె॥ 35

కంసు—నేను నీయాలోచనయే చేయుచున్నవాఁడ (తెరఁగంకఁజూచి) ఎవరక్కడ

(వేత్రహస్తుండు ప్రవేశించి) జయము జయము మహారాజా! యిదిగోవచ్చితి నేమియాజ్ఞ.

కం—వేత్రధరా-సేవకులకు నీవిట్లాజ్ఞాపింపుము.

మ॥ అరికట్టన్వలెఁ బుణ్యతీర్థతప ఉద్యానాటవీసీమలన్
బరిమార్చన్వలె విప్రదేవభజ నవ్యాపారులౌమర్త్యులన్
జెరచంగావలె సత్యదాననియమ శ్రీవేదయజ్ఞంబులన్
నురుమాడన్వలెవేగ బ్రహ్మశివవిష్ణుస్వర్గరాణ్ముఖ్యులన్॥ 36

వేత్రహస్త—చిత్తము రాజా! (అనినిష్క్రమించును)

కంసు—మంత్రివర్యా నీపనిలోనీవు తక్కువఁజేయకుము. మేమును దడనంతరకరణీయమునకై ప్రయత్నించెదము. (అందరు నిష్క్రమింతురు.)

ఇది శ్రీజానపాటి పట్టాభిరామశాస్త్రిచే
నాంధ్రీకృతంబగు కంసవధమునఁ బ్రథమాంకము.

కంసవధము.

ద్వితీయాంకము.

[అంతటఁ దాళజంఘుఁడు ప్రవేశించును.]

తా — మనకులమునకుసహజశత్రువుఁడైనపురాణపురుషుఁడు మానుషవేషధారియై యెక్కడనో ప్రచ్ఛన్నముగనుదయించెననివినవచ్చుచున్నదికావున నాసంగతిఁదెలిసికొనిరమ్మయని యమాత్యుఁడాజ్ఞాపించియుండె నదియిప్పుడేమితెలుసుకొందును!

చం॥ సురనరసర్పలోకములఁజూచిరిచారులు జొచ్చి యంతటన్
జిరము సరిద్వనాద్రిబిలసీమలు పుణ్యాలయాశ్రమంబులున్
హరహర శౌరివార్తదెలియంబడదాయెనొకింతయేని నే
నెఱుఁగకముఖ్యసంగతిని నేలిక కేమనివిన్నవింతుహా॥ 1

(తడవువిచారించి నిట్టూర్పునిగుడ్చి) అయ్యయో.

తే॥ కానిఘనమైనపనిఁజేయఁగాఁగలాఁడు కపటుఁడౌకాలుఁడొక్కఁడేకాదెజగతి
డింభకునినుండి కాకున్న జంభభేది జేతయయ్యును మారాజు భీతిపడునె॥ 2

(స్మృతి నభినయించి హర్షముతో) ఓహో యీవాడుకయొకటియున్నదికదా యేదంటే.

ఆ॥ లలి యశోదచేతలాల్యమానుండౌచు నందగోపసద్మమందయందుఁ
బెరుఁగుచున్నవాఁడుధర వాసుదేవుండు బాలలీలలందు లోలుఁడట్లు॥ అని

చ॥ మనుజులకుండనట్టిజనమాన్యగుణంబులు పౌరుషంబునున్
గనుఁగొని యాదిపూరుషునిగామదినమ్మి వధించనీతనిన్
బనుపఁగఁబడ్డవారుమునుపల్వురు ధేనుకపూతనాదు లిం
కనుజను దేరరైరి యిటుక్రమ్మరి యక్కట యేమిహేతువో॥ 4

కానిమ్ము. ఆమందచేరువకే పోయెదను (అనినడచిముందుఁజూచి) ఓహో యోవ

లహానుఁడగుగోపపురోహితుఁ డిచటే యున్నాఁడు కాబట్టి యీయనవలననే సమాచారమంతయుఁ దెలిసికొనియెద (సమీపించి) గర్గా నమస్కారము.

గర్గు—కుశలీభవ.

తా—ఎంతదనుకఁబ్రయాణము?

గ—నందునను మతిచే గోకులోత్పాతముల శమింపఁజేయ ధ్రువతీర్థమున కేగుచున్నవాఁడను.

తా—గోకులమందేమి?

గ—ఆహా! గొప్పదురవస్థయే సంభవించినది చెప్పెద వినుము.

శా॥ భేతాళగ్రహపూతనాదిదళమా భీమంపు బాలగ్రహ
ప్రాప్తం బెట్లొ ప్రశాంతమయ్యె మణిమంత్రాదిప్రయోగంబుచే
నాతర్వాత బకాదిరాక్షసులచే నారంభితోత్పాతుఁడై
వీతప్రాణులఁజేసె వారి స్వయమే వే బాలకృష్ణుండహో॥ 5

తా—(తనలో) మే మెందుకొఱ కాయాసపడుచున్నారమో యదియే ప్రస్తాపించుచున్నాఁడు (ప్రకాశముగా) ఎవరెవరిని బరిమార్చెరో స్పష్టముగా వాక్రువ్వుడు

గ—చ॥ ఇరువురు తొల్లి మ్రాకులుగ నేర్పడియుండఁగ నందునింటిముం
దరను నెరింగి బాలకుఁడు తాను హఠాత్తుగఁ గొంటెవై తివం
చరుచుచుఁ దల్లి లేనడుమునందునఁగట్టినమానురోలుఁ ద
త్తరుయుగమధ్య నడ్డముగ దారిచి యీడిచి కూల్చెఁ జెల్లునఙ॥ 6

తా—(స్వగతము) వీరు నారదశాపమునఁ జెట్లయిపడియున్న నలకూబరమణిగ్రీవులు. భగవత్సన్నిధానమున వీరికిశాపము నిర్ముక్తమైయున్నయది. కుబేరకుమారులు. (మరలభయముతో) కావున నిజముగా భగవంతునవతార మిదియే. బాలక్రీడలనుభవించుచు నున్నవాడు. కానిమ్ము తెలుసుకుందము (ప్రకాశముగా) ఇంకొకరిసంగతిఁ జెప్పుడు.

గ—సీ॥ కంసునానతిఁ జొచ్చి ఘను నందువాకిటనొకవసారాక్రింద నుండినట్టి
పాపిష్ఠశకటంబు బాలకుండీక్షించి యిది కృత్రిమంబటంచెఱిఁగి పిదప
స్వస్తికృద్బ్రాహ్మణుసన్నిధానంబునఁ బనితొందరందున్న జననిచేతఁ
గనుఱుకోఁబడి పొట్టకడులోతుకుంబోవఁ బొర్లాడుచుం బడిభూమిమీద

తా—(గర్వముతో) తర్వాతఁ దర్వాత?

గ—ఆ॥ పాలకొఱకు గుక్కబట్టియేడ్చుచుఁ గాలఁ దన్నఁ బెద్దవ్రేలుదగిలిలీల
మాయదారిబండి మహిఁ దునాతునకలై విరిగికుప్పగూలె వేగిరంబ 7

తా—అన్నన్నా యెంతపని యెంతపని. ఇఁకఁ దక్కినవారి కబురేమి.

గ—మ॥ విలయంపున్ సుడిగాలివీచి యినువున్ వేగం దృణావర్తకుం
(2) డిలపైనుండిగ్రహించి మీదికెగసెన్ హీనేక్షణుల్ గాజనుల్

తా—(ఊరడింపుతో) తర్వాతఁ దర్వాత.

గర్గ—(3) బలిమిన్వానిని గొండకంటెబరువై బాలుండు మేన్ బిండిగా
(4) శిలకుంబై బడవైచె గొంతుబిగియం జేఁబట్టివ్రేలాడుచున్

తా—అబ్బా యికను త్తదేజయాశ (తృణావర్తునుద్దేశించి) అహో తృణావర్తా.

మ॥ ఉరుకుల్ బెట్టుచుస్వర్గపట్టణముపై హుంకించిదండెత్తుచో
గరిమన్ బల్ సుడిగాడ్పులోఁజనుచు నాకాశంబునన్ సంరుద
త్సురరాజాళిసమేతమైన కనకక్షోణీధ్రశృంగంబునన్
ధరియించందగితూఁడఁబీకి విలయన్నాళాంబుజంబట్లుగన్॥ 9

అటువంటినీకుఁగూడ మనుజబాలకునినుండియే యీదశసంప్రాప్తమైనదికా.

గ—ఆ॥ ఏయరిష్టములును నెటులేనివాఁడయ్యు మెడకుఁదగులుకున్న బుడుతచేతఁ
గొరుకఁబడిశరీర మరని మేషములోన జీనమెడలికూలె దైవమహిమ॥ 10

తా—చీ యెంతకార్యమాయె అబ్బబ్బా యేమికష్టమువచ్చె. ఇఁకఁ బూతనవృత్తాంతమేమి.

గ—ఈచెప్పినవారికిజరగినబహుమానమే జరగినది.

ఉ॥ మూఁడుజగాలవారికినిమోహముగల్గినయేసమేసి యా
(2) పాడుది కుర్రకున్ విషపుబాయిలుబెట్టెనునోటఁ బీలిచెన్
(3) వాఁడునుసారమెల్ల నటుపైనది పూర్వపురూపుఁదాల్చెఁబో

తా—(ఉత్సాహముతో) తరువాతఁ దరువాత.

గ—(4) తోడనెనీల్గె నేడుపులతో బధిరీకృతగాజగత్తహో 11

తా—హా వత్సా నిప్పులేనిచోట మిడుతవలెనైపోతివే.

శా॥ పిల్లా మానిసికుర్రమూలమున నీపేర్మ్యయు టేక్షింపఁగాఁ
జిల్లుల్ తొల్చుటవజ్రఘట్టితశిలన్ నీ వజ్రకీటంబు రా

యెల్లన్ రెల్లునబ్రిద్దలౌటయగుఁగానీ పిడ్గుచేఁగా దహో
కొల్లామిణ్గురుబూచివెల్గున హిమక్షోణీక్షయంబౌటగున్॥ 12

(పొడవుగా వేడిగా నిట్టూర్పువిడచి)

సీ॥ కంసమహారాజుగారికిఁగలిగిన యీమహాతాపంబె యగ్నిగాఁగ
బ్రాహ్మణుల్ దేవతల్ బల్ఘృతధారగా లలి స్వర్గమేలుటే ఫలముగాఁగ
శత్రునాశనరూపసవనమారంభించి యసురయశఃపయ ఆహుతులను
వేల్చుచుండినయట్టివిధి సమింధనమంత్రముగనిన్నుఁజేసె హా మోసమనక
మరియునింకమీద మంచిపూర్ణాహుతి నెవరిఁజేయఁగలడో యేమొకాని
యుంచుకంతయేని నెరుఁగలేకున్నాను గ్రూరుఁడాతఁడౌటఁ గుర్రదాన 13

గ—ఆసంగతియును దొందరగానే స్పష్టపడును గాలసూత్రధారుఁ డతిచపలుఁడు కాఁడా. నిముషమాలస్యమునకోర్చునా మనముపేక్షించుటకు.

తా—తర్వాతఁ దర్వాత.

గ—తర్వాతఁగూడ నాలాగున నేమీదమీదఁగల్గుచుండెడియుపద్రవములుపడఁజాలక పల్లెగొల్లలందరు నుపనందుఁడను బెద్దగొల్లతో యోజించి మందనుంచి ప్రయాణమై నాతిదూరమున నిరామయంబును దృణజలసమృద్ధంబును నగు బృందావనమధ్యముం బ్రవేశించిరి.

క॥ అక్కడఁకూడవిలీలన్ దక్కరిపిల్లఁడు బకాభిధాను బ్రిలంబున్
జక్కాడె ధేనుకున్ హలి యొక్కఁడుదోట్పాటుగాఁగ నుపశమదఘుఁడై॥ 14

తా—(దుఃఖముతో) హా వత్సలారా అకస్మాత్తుగానే యెటులనశించినారురా(గోషముతో)ఈపోతురా తెంతతూలుకుఁబోవుచున్నాఁడు. ఓరీపాడుయముఁడా.

సీ॥ అలనాడు కంసమహారాజుగారితోఁ గలిగినబలోర్వర గెలువలేక
తమతమవార్వముల్ తరిమికొట్టుచుభీతిఁ బారిపో సర్వదిక్పాలకులును
బెదరినీమహిషంబు బిట్టల్కఁబడవైచి కొమ్ముల మేనెల్లఁజిమ్మిపోవఁ
బరతెంచిమాభటుల్ భయపెట్టుచుననిన్ను నరుగఁ గారాగృహమందుఁద్రోసి
గీ॥ యీవు పెనుపంతమైనందు లేవకొక్క
ప్రక్కఁబడియుండ మూల్గుచున్ ముక్కకొనుచు
జాలినడి నేనుగాదురా సరవివచ్చి
పట్టివిడిపించినాఁడను బాపమనుచు॥ 15

గ॥ (స్వ) ఉ॥ (1) క్షేమముకొంచెమేనిరహిఁ జేకునున్నదొ లేదొ మాకిటన్

(నిట్టూర్పువిడచి)

(2) భూమిపుఁ డుత్తమకుత్సితుఁడు భూరివిరోధి యిఁకేడ మేలగున్

(గర్వముతో)

(3) మామకపాపపుంజములుమాసిన నాభగవంతు డింతకున్

(4) ప్రేముడిఁజూపి కొంచె మరిభీతి శమింపఁగఁజేయఁబూనులే॥ 16

తా—మరి నిర్భరాశ్చర్యగర్భుఁడై యర్భకాకారమున మారియున్న యఘటనఘటనా సమర్థుడగు నాయాటకాఁ డిపుడెక్కడఁగండ్లబడునో.

గ—గోకులసమీపమందుండి నేను నింతకుమున్నే విన్నాను. ఏమంటే.

ఆ॥ జరుపఁదలచిమధుర వరధనుర్యాగంబుఁ । దోడితేను రాముతోడఁ గృష్ణుఁ
గ్రూరుడయ్యుమిగుల ధీరు నక్రూరుఁడా । మేనమామ బంపఁబూనెనంట॥ 17

తా—మిత్రమా! నీకానతిచ్చినపనిలో నీవు మొదలుము నేనును బృందావనమువద్ద నీ పిల్లవానిజాడ తేపోయెద (అనిబయలుదేరి) అదుగో యిదియే బృందావనము. ఇందుఁ గ్రక్రని వెదకెద. (అనినడచును.)

(తెరలో.)

ఓరోరివ్రజవాసులారా! సావధానులరుకండు దూకులుబెట్టుచు దగ్గరకువచ్చుచున్నదిది

ఉ॥ మిక్కుటమైనకోపమున మేదినిదన్నఁగ గిట్టతాకులన్
జిక్కఁగలేచుదుమ్మునకు శీఘ్రము గ్రామ్యులకండ్లుబోవఁగాఁ
జొక్కఁపుతోకబల్విసరుచున్ సిగిలింతల మూర్ఛవోజనుల్
తిక్కడిజూలువెంట్రుకలఁ దీండ్రఁపుగుడ్లుగలట్టి వాజిహా॥ 18

తా—(సందేహముతో) ఆ! యిదియే మైయుండును.

ఉ॥ ఆవులు పాడిబర్రెలును నప్పుడుపుట్టిన యట్టిదూడలు
న్నావుగఁగల్గి రాజిలెడి నందునిగ్రామముమధ్యఁ గారణా
లేవియులేక గ్రుక్రమున కిట్లరుదెంచుట కల్లబోదుగా
తావులువీడిపర్వగను దండిభయంబున గొల్లలెల్లరున్॥ 19

(మరలఁదెరలో)

చ॥ కదనుననీటుగా నడువఁగాఁజని కొంచెము సేపు దౌడుతో

మదమునఁదాఁబరుంగిడుచు మంచిగఁగొంచెము నేఫు గిర్గిరన్
వదలకరౌన్ దిరంగి బహువారము లంఘ్రులెచ్చుధూళిలో
విదితముగానియీహయము వీధుల నెల్లరఁ గష్టపెట్టెడిన్॥ 20

శౌరి — (బాగుగానాలోచించి) నిజముగావీఁడు రాజుగారి యాజ్ఞచే హయరూపమున్ దాల్చివచ్చిన వివిధమాయావేష కరణసమర్థుఁడగు కేశి కావచ్చును. (సంతోషముతో) కావున సకలసురాసుర చక్రదుస్సహపరాక్రముఁడగు వీనిచేఁ దక్షణమె మా పగవాఁడు సపరివారముగాఁ బరిమార్చబడును. బాగురా కేశి బాగు, కృతకృత్యుఁడవైతివిరా యేలన.

తే॥ అతిబలాఢ్యులురక్కసుల్ హతముగాఁగ । మాయమైపోవమాయలామాయకాని
యెడను గంసునివైపువాసప్పుడీవ । యెదిరిపక్షంబుగెల్తువాచెంచిరిచట॥ 21

(మరలఁ దెరలో)

ఓగోరి గోపాలకులారా! అదృష్టవశమున మనము బ్రతికితిమిరా.

చ॥ విడుమభయంబు ధైర్యములువేగమదెచ్చుకొనుండు నేత్రముల్
పడిదెరువుండు గండిటుల నదికడాగగభూబిలంబులన్
పిడికిలిఁజొన్పి బిడ్డలగు భీమమునోటను నట్టిపోడ్వఁగా
లాడలాడగారినెత్తురు లలోయనికూలెనువాజి కృష్ణుచేన్॥ 22

శౌరి — (నేగిరపాటుతో బాగుగాజూచి) ఏమీ నిజముగానె కూలెనా ఆహా!

తే॥ పడగరక్తముముక్కునఁ బుడమిబొరలి । మన్నుగరచుచు విలవిలతన్నుకొనియె
గురకవెట్టుచునేల జూల్గొట్టుసాగె । నిలువవికవీనిప్రాణముల్ నిముసమయిన॥

కటకటా జీవకోటిహృదయములు మహాకఠినములు. అటులగానిచో ననేకప్రకారములుగా కులక్షయమగుచున్నను నేనిట్లుబ్రతికియుందువా. వీఁడీల్గినాడు రాజుగారికిఁ గమృత్యువు సన్నిహితమయినది నిశ్చయము. యిఁక దైవయత్నమేకాని మనయత్న మెంతమాత్రమును లేదు. యేలన.

చ॥ అనుకొనలేదునోట మనమందుఁదలంచగలేదు వీనులన్
విని కనలేదునేత్రముల వేమగాఁగలయైనగాంచలే
దనుమతి సేయలేదెవరు నక్కట జ్యోతిషుకుల్ వచించలే
దును బతికిప్పుడేర్పడినదుఃఖము దుర్విధి తెచ్చిపెట్టెఁగా॥ 24

అమాత్యునకీసమాచారము విన్నవించెద. (అని నిష్క్రమించును.)

ఇది శ్రీజానపాటి పట్టాభిరామశాస్త్రిచే
నాంధ్రీకృతంబగుఁ కంసవధమున ద్వితీయాంకము.

S. K. P. PRESS, BAPATLA.

మ॥ తగఁ బెద్దన్నల ప్రతాపములు విద్యాసంపదల్ ధర్మత
త్త్వగరిష్ఠస్థితి వాగ్విలాసములు సంస్థానమ్ములుం జెప్ప నా
జగతీనిర్జరవర్యుఁడిట్లను సమస్తప్రాజ్ఞులున్ నిక్కమై
పొగడొందందగియున్న శూద్రునకు భూపుల్ కన్నెనీఁజాలు రే॥ 73

తే॥ తప్పఁజేసితి రొక్కయత్నమున మీకు నవనిపతికన్యదొరకును పాయ మొకటి
మదిజనితమయ్యె మీకు సమ్మతమయేని దెలియ వినుఁడింక దీనసందియము వలదు॥ 74

సీ॥ వారణకట సముద్వాంత దానాంబు జంబాలితద్వార క్షమాతలుండు
ప్రత్యర్థిపార్థివప్రకర కోటీర రత్నావళీ నీరాజితాంఘ్రియుగుఁడు
సింధుకాంచీపరిష్కృత దక్షిణభుజుండు సాంపరాయాగ్ర వాసవసుతుండు
రాజోచితాధ్వరారంభక్రియా సంతతాహూత నిర్జరేశాదికుండు
ధర్మవశవర్తి రాజకందర్పమూర్తి సకలవిద్యాగసజ్ఞానసంగతుండు
మార్గణజనైక కల్పకక్ష్మాజమనఁగఁ దనరుఁ గంచర్లఁ గృష్ణగంధర్వనృపతి॥ 75

తే॥ అన్నృపాలున కఖిలదేశాధిపతులు కాన్కలుగఁ దెచ్చియిచ్చినకన్నియలకు
నాత్మజాతులు సింహసంహనను లధిక బలులు నూర్గురు నూర్గురు బాలికలును॥ 76

కం॥ కలిగిన తనయులఁ దనయలఁ । బలుమరుగ నుగొనుచు నతికృపాభావము సం
ధిలఁ దండ్రి సుతులనూర్వుర । విలువిద్యలయందు నేర్పు వెలయించె వెసన్॥ 77

ఉ॥ అంగ కళింగ బాహ్లిక ముఖాఖిలభూపతులిండ్ల నూతనా
నంగకళాధిదేవతలనం దనరారెడికన్యలన్ సము
త్తుంగశతాంగబృందములతో వెసఁదెచ్చి సమస్తబాంధవుల్
పొంగుచుఁజూడ నుత్సుకతఁ బుత్రులకుందగఁజేసెఁ బెండ్లిళుల్॥ 78

వ॥ తదనంతరంబ

చ॥ మదనుని పువ్వుటమ్ములో రమాతరుణీప్రతిబింబపంక్తులో
పొదలెడిజాళువా పసిడిబొమ్మలో రత్నశలాకలో ధరన్
గదలని చంచలాలతలో గ్రాలెడి నంచు జనుల్ నుతింప నా
సుదతులఁ గైకొనం దగిన శూరవరేణ్యులకిచ్చె నత్తరిన్ 79

ఉ॥ ఆధరణీశ్వరుండిటుల నందరకుంగడగొట్టు పర్వబిం
బాధరి నొక్కకన్నెఁ దగునట్టివరుండెటలేక ధారుణీ
నాథులయిండ్లకున్ వెదుక నాల్గుకడల్ జనుడంచు సర్వవి

ద్యాధిపులైనవిప్రుల రయంబున నంపె మదుక్తులింక దు
ర్బోధలటంచు నెంచక కటుబోయినఁ గార్యము సత్ఫలంబగున్ 81

వ॥ మరియు నింకొక్క విశేషమ్ము వినుండు. 83

కం॥ మునుపటివలె వెలమండని । వినికిరిగా కుండ భూమివిభుసుతుఁడనుచున్
జనపతికిఁ జెప్పి పటముం గనుపడఁ జేసిన నతండు కౌతుకమందున్॥ 8[3]

చ॥ అనుచు మహీసురుండు వినయంబునఁ జెప్పిన సంతసించి యీ
పని దగునంచు నెంచి మురిపమ్మునఁ బత్రము మోచికొంచు న
య్యన ధరణీసురుల్ చని రహంబులు రాత్రులు పాదచారులై
జనవిభుడైన కృష్ణనృపచంద్రవిలోకనకౌతుకంబునన్॥ 84

వ॥ ఇట్లు కతిపయప్రయాణంబులం జని చని

శా॥ చంచత్కాంచనసౌధయూధశిఖరాంచత్కేతుదండాంశుకా
కుంచోత్సారణలన్ నిలింపనగరీకుడ్యస్థలుల్ బాసి ర
మ్యంచుం దత్పురలక్ష్మిబిల్వఁగతిఁ జిత్తానందమొందించు నా
కించర్లాఖ్యపురంబు గాంచి రనురాగం బాత్మ నుప్పొంగగన్॥ 85

తే॥ కాంచి యప్పట్టణంబు వర్ణించి మించి వివిధరత్నాపణాంచితవిపణిమార్గ
ములను గాంచనసౌధగోపురసహస్ర దీప్యమానమై యొప్పు రాజమందిరముఁ జేరి

క॥ ప్రతిహారులచేఁ దమసంగతిఁ బుత్తెంచిన విభుండు గౌరవమున మీ
రతివేగంబున సభ్యాగతులం దోడుకొనిరండు గాఢప్రీతిన్ 86

క॥ అని దౌవారికులం బంపిన వారరుదెంచి మిమ్ముఁ బిలుపించె విభుం
డనుపమసంతోషంబునఁ జనుదెండని కేల్మొగిడ్చి జాగిలి మ్రొక్కన్॥ 87

తే॥ కృష్ణగంధర్వదర్శనాత్కీర్ణహర్ష మూర్తులనసంగ వీరధైర్యమున నర్థ
రాసుపర్వులు కక్ష్యాంతరములు గడచి వెస సుధర్మను బోలు రాజసభఁ జేరి॥ 88

సీ॥ సూత్రవృత్త్యర్థప్రసూచితస్వమతానుకారులౌ ద్విజులొక్కదారి నెరయ
నాటకాలంకారనానార్థసారస్యవిదులొక్కచో వేనవేలు వెలయ
బంధురబంధప్రబంధసత్కల్పనాచణులైనకవులొక్క సరసమెరయ
నారోహణావరోహణతానవిజ్ఞానగానవిద్యారతుల్ గలసిపాడ
భరతశాస్త్రనిరూఢి నచ్చరలపోల్కె వలయు నానాగతుల వారవనితలాడ

మండలాధీశవీరసామంతవరులు హస్తములు మోడ్చి స్వస్వకార్యములు దెలుప
నిండుకొలువున్న గంధర్వనృపతిఁ గాంచి॥ 89

క॥ వితతఫలంబులు మంత్రా । క్షతలు లతాంతములు దివ్యగంధములు వశీ
కృతనొప్పినజన్నిదములు । పతికిం గానుకలు వెట్టి ఫలికిరి విప్రుల్॥ 90

ఉ॥ స్వస్తి తనూజబాహుబలసాధితకీర్తికి సర్వధారుణీ
శస్తుతభూపరార్హ్యకృతసత్రసగమాతదేవకీర్తికిన్
నిస్తులదానలక్షణ వినిర్జితసజ్జనబృందజార్తికిన్
నాస్తికతాదిభేదనపటానవమూర్తికిఁ జక్రవర్తికిన్॥ 91

మ॥ అని దీవించిన రాజు భూసురులకత్యంతప్రియం బొప్పఁ బా
వనపీఠంబులు వెట్టి మ్రొక్కి కరుణావర్ధిష్ణుఁడై వారిదీ
వనలం బొంది మహాత్ములార యెటఁ బోవం బూని మీ రిట్లు వ
చ్చిన కార్యంబు సవిస్తరంబు వినఁ గాంక్షింతున్ వినం జెప్పరే॥ 92

క॥ అని రాజడిగిన విప్రులు । జనితానందంబుతోడ శయములపటముల్
గనుపరచి చెప్పఁదొడఁగిరి । జనవిభుఁ డేకాగ్రమానసంబున వినఁగన్ 93

సీ॥ కార్తవీర్యక్షమాకాంతునన్వయమున జనియించె సుందరచక్రవర్తి
యాసార్వభౌమున కాత్మజాతుండు సంభవం బొందె నల్లభూపతి యనంగ 94
నాధారుణీజానికగ్రపుత్రుండు గాఁ దనరారె రాజకందర్పమూర్తి
యామహామహునకీడైనకన్నియఁ జూడ శకబాహ్లీకాదిదేశముల వెదకి
కానకెచ్చోట భవదీయకన్యకాలలామ ముక్తాలవాంబనా లాలితాంబ
గలదనుచుఁ జెప్ప మారాజు కాంక్షఁ జేసెఁ గాన మారాకకు నిది కారణంబు॥ 95

తే॥ బుద్ధులకుఁ బెద్ద పటుబలంబునకుఁ బెద్ద లలితసౌందర్యమునఁ బెద్ద కలనఁ బెద్ద
సాములను బెద్ద మేటిరిచ్చలను బెద్ద పేరుమాత్రమె కాదు తాఁ బెద్దరాజు 96

క॥ కలగుణములెల్ల జెప్పఁగ । నలవియె నలువకును మదనహరునకు హరికిన్
జిలువలరేనికి నైనన్ బలుమరు సెన్నంగ నేల పార్థివముఖ్యా॥ 97

క॥ అనువిప్రేంద్రులపలుకులు । విని యాదరభరితుఁడగుచు వినయంబున ని
ట్లను మకుటనిడినశిరమున । తను సుళ్ళున్నవని చూడఁ గూడునె యెందున్ 98

తే॥ వెలయు వంశంబు గృహము పవిత్రమయ్యె । నల్లవిశ్వంభరాధీశు నాత్మజునకు

హర్షమలరారముక్తాలవాంబనిచ్చి । చెలఁవుమీరఁగఁ బెండ్లిఁజేసెడికతమున॥ 100

మ॥ అనిదైవజ్ఞులఁబిల్చి లగ్నమిడి గంధాద్యర్చలన్ విప్రులన్
మనుపూజించిన వాంబరాభరణముల్ మోదంబుతోనిచ్చిపం
పిన మాచాపురికేగి భూసురులు సంప్రీతిన్ విభుంజూచి తె
చ్చినసందేశము విన్నవింప విని నిశ్చింతాత్ముఁడై వేడ్కతోన్। 101

సీ॥ కాంచనకేతనాభ్యంచితాలంకార మందరాగోపమస్యందనములు
సరిదభివ్యక్తభూధరపంక్తులనుబోల్పఁ దార్కొన్నమత్తమాతంగసమితి
గ్రహరాజరథ్య వేగస్ఫూర్తినిరసించుబాగ్ధ్యంబుగలుగు సైంధవచయంబు
పంచాననకిశోరపాటవస్ఫురణాలమీరి వెన్నీయనివీరభటులు
చామరాందోళికాసితచ్ఛత్రముఖ్య రాజబిరుదాంకములు విచిత్రములుగాఁగఁ
జతురభేరీమృదంగనిస్సాణపటహ భాంకరణనాదముల నింగిఁబగులఁజేయు 102

తే॥ మండలాధీశసామంతమండలంబు దండనాయకసమితి ప్రధానసంఘ
మవనిపాలకబంధుమూర్ధాభిషిక్త గణము గారుత్మతాందోళికములననువ 103

కం॥ పంచమహావాద్యనినా దాంచితమైమించు రత్నహాటకభూషా
చంచలమగుకరిపైనె క్కించుడుబెద్దన్న నటు స్వకీయజనంబుల్ 104
కం॥ అలుగుపతివీరవిద్యా జలజాక్షింజూచి నీవుజని శుభకార్యం
బలువుగజరిగింపుము కా వలసినపని నీకుఁజెప్పవలెనెమ్మగాత్రీ 105
వ॥అనిబహూకరించి 106

మ॥ అలవిద్యాజలజాక్షినంపిన భుజిష్యాసంఘముల్గొల్వఁ బ
చ్చలపల్యంకికనెక్కి మాగధభటాంచత్స్తోత్రముల్ దిక్కులన్
వెలయన్ వాజిఖురాగ్రఘట్టనచలద్విశ్వంభరాధూళి యా
జలజాతాప్తునిగప్ప సైన్యములతో సమ్యక్ప్రయాణంబులన్ 107

శా॥ఆకంచర్లపురోపకంఠమున సైన్యంబున్ డగన్ డించి ది
గ్భ్యాకంపంబుగ వాద్యఘోషములు పెక్కుల్మ్రోయఁగా శోభనో
ద్రేకంబొప్ప ధరాతలేశుఁడు మహీదేవోత్తమశ్రేణితో
వీకన్ వారతలోదరీనటనముల్ వేడ్కన్ నిరీక్షించుచున్ 108

కం॥ కొమరగు స్రక్చందన కుం కుమచూర్ణద్రవ్యముల్ దుకూలాంబరముల్
ప్రమదమునఁదెచ్చి పెండిలికొమరునిబూజించి తోడుకొనివచ్చె వెసన్ 109
వ॥ తదనంతరంబ 110

క॥ కల్యాణవేదిఁ గాంచి । కల్యాణముఁ బొడఁగాంచుచుఁ గాంతలనమ సౌ
శీల్యాదిగుణయుతులం బ్రా । బల్యముఁ గన్నట్టికన్యఁ బతి మోలనిడక్ 111

కం॥ చిత్రితమూర్తిక్యాంచిత । పుత్రికలం బోలు కళలఁ బోలుచు శుభచా
రిత్రికి లనఁగన్ మంగళ । సూత్రముఁ బెద్దన్న గట్టె సుఫలగ్నమునన్ 112

తే॥ అక్షతారోపణాదికార్యములఁ జరిపి । యవని సురులఁ జతుర్విధాహారములను
దృప్తినొందించి బాంధవశ్రేణికి భిన । వాంబరాభరణంబు లత్యాప్తి నిచ్చి 113

ఉ॥ బాసటఁ జేసి పంపిన నపారముదంబులతోడ వెసన్ నిజా
వాసములొప్పఁ జేరిరి సవర్గములై వివిధావనీపతుల్
వాసిగ వీరవిద్య కనివారితకాంచనరత్నభూషల
వ్వాసవకల్పుఁ డిచ్చి కరిపంకరుహాంబుల మోడ్చి యిట్లనున్ 114

తే॥ సరసిజానన మత్సహోదరివి నీవు । కలదు సందేశ మొక్కటి తెలియ వినుము
నీకుమారుండు పెద్దన్న నూకటీరమున వసింపఁగవలెఁ గొన్నిదినములిచట॥ 115

కం॥ నూరుగురల్లుండ్లకు నీ । కూరిమి సుతువనకును వేడ్కఁ గొనసాగఁగ ని
చ్ఛారతినుండఁగ నాయధి । కారమునకుఁ దగిన యట్టి కానుక లిత్తున్ 116

కం॥ నీకోడలు నీపుత్రికఁ । జేకొంటే యిచట నుండిరేని శుభంబుల్
జేకురు మీకును మాకుం । గాక విశేషంబుగ లెదె కల్యాణనిధీ॥ 117

వ॥ అని వీరవిద్యాదేవిని గౌరవించి నవీనాంబరాభరణ మాల్యానులేపనాదులం
బూజించి పంచిన సకల సైన్యసమేతయై పాలమాచాపురంబునకుం జనియె॥ 118

కం॥ ముత్యాలలవాదేవి । రత్యాదిసుఖానుభవ నిరంతరకాల
వ్యత్యయ మెఱుఁగం జిరదాం । పత్యతఁ బెద్దన్న గూఢభావముతోడన్ 119

కం॥ శయనాసనభోజన సత్క్రియల నహోరాత్రమును సతీపతు లమిత
ప్రియమున నుండఁగ మదనం । దియ మొందిరి మందుఁడనుచుఁ దెలియ నిన్నృపతుల్॥

శా॥ తోడల్లుండ్లు రథాశ్వవారణసుటాస్తోమాధిరోహక్రియా
చూడారత్నములై పరశ్వధగదాశుర్యాగ్రకాత్రేయక
క్రీడాయుద్ధములం బెనంగుచు ధరారేణుప్రకీర్ణాంగులై
రాఁ డేమియ్యెడఁ బెద్దరాజనుచు దోర్గర్వంబునం బల్కుచున్॥ 121

తే॥ వస్త్రమాల్యాభరణముఖ్యవస్తువులకు నన్నపానాదులకును బెద్దన్న పెద్ద

ముసలముద్గరకుంతకార్ముకముఖాఖిలాయుధంబులఁ బెనఁగఁ జిన్నట్టోఁడితఁడు॥ 122

కం॥ కాంతాజనములతోనే । కాంతంబునఁ గాంతనొల్లెఁగడపెడుఁ గాలం
బింతయెఱుంగక నీక్షితి । కాంతుం డీపగు నెకవ్యకను గోచకిలన్॥ 123

కం॥ అనుపరుషాలాపంబులు । వినిలవ యే కాంతిముగను విభుతో మధుర
ధ్వని వెలయఁబలికె వల్లభ । నినుజనులు హసింపు మెండ నేవినఁజాలన్॥ 124

తే॥ సాముగరిడీలలోన నీసాటివారిఁ గలసి శ్రమియింపఁగాశక్తికలుగదేని
లెమ్ము రాజాజ్ఞగొనుము పైనమ్ముగమ్ము మనపురముఁ జేర సర్వసంపదలుగలుగు॥

వ॥ అనిపలుకుచున్న ప్రియురాలివాక్యంబులువిని వల్లభుండిట్లనియె 125

మ॥ తరుణీ నన్నుహసింపఁజూచు నరనాథశ్రేణి నొక్కుమ్మడి
న్పరిఘాసిచ్ఛురికాగదాపరశుబాణశ్రేణి చేఁజెక్కి వీ
రరమాశ్లేషితమూర్తినై ఖచరవర్గం బాత్మ హర్షింప మ
త్పురిఁ జేరంగలవాఁడ నిన్నుఁగొని చేతోమోదముం జెందుమా॥ 126

తే॥ పరులువినకుండ మద్భుజాబలము నీదు । చిత్తమున సందు మింకనాక్షేపమేల
సాధువృత్తిని గొన్నిఘస్రములునిలుతు । నేర్పుతో బూదిగప్పిన నిప్పువోలె 127

వ॥ అని లవాదేవిం బోధించి యొక్కనాఁ డర్ధరాత్రంబున 128

కం॥ ఖురళీశాలాద్వార । స్ఫురితకవాటంబు నూరుపుల్లయినుమునం
గరమొప్పియున్న దక్షిణ । చరణంబున విఱుఁగఁదన్నె శకలంబులుగన్ 129

కం॥ తన్నియటఁ జొచ్చి సాధన । లున్న ధనుశ్శాలకేగి యున్నతధనువుల్
గొన్ని విదళించి కైదువు । లన్నిటి విశకలములుగాఁగ నరవరుజేసెన్ 130

తే॥ చేసి కేళీనివాసంబుఁ జేరి తాను । గానియట్లు లవాంబికాగాఢమదన
కదనజాగరాసమున నోరగన్నుమోడ్చి । మేనెఱుంగక నిద్రించె మెలతజాడ 131

వ॥ మఱునాఁ డరుణోదయంబున 132

ఉ॥ భూపకుమారసంఘములు బోయి శరాసనశాలవాకిటన్
న్బాపినలోహభారశతబంధురదీర్ఘకవాటభంగముల్
చాపకృపాణకుంతముఖశస్త్రవిభేదముఁ జూచి మానవుం
డోపునె చేయఁగా నతని నోర్వఁగ శక్యమె యెంతవారికిన్ 133

తే॥ కన్నమొక్కటి లేదు తస్కరుఁడు గాడు । ఘనతరోచ్చకవాటప్రఖండనంబు
జనుఁ డొకండిట్లు సేయ దుస్సహతరంబు । దత్తుఁ డొకఁ డిందులేఁడు పెద్దన్నదక్క!

కం॥ తిన్నఁగ వడఁగెలె డా । కొన్న స్మెదలంగ జేడు కోప యుతనికి
న్నన్నుత శౌర్యబలోన్నతు । లన్న వను మరువను గొల్వ దూహింపంగన్ 5

తే॥ మది నిటు దలంచి భూప జామాతలెల్ల । శీఘ్రగతితోడఁ బెద్దన్నఁ జేరఁ బోయి
రాజకులవర్య యంతఃపురంబులోన । రేబగళ్లుండి నీ సంతు రేఁ బడగున 136

మ॥ మృగయాదోహమువన్న రాధిపకుమారీవల్లభుల్ విస్ఫుర
ద్గుగ కాణాసన మండలాగ్ర పరిఘా స్ఫూర్జత్కరాంభోజులై
ఖగర ధ్యావ్యగవాగురల్ సుభటసంఘంబు చేర్పడంబట్టి తే
రగజాశ్వంబుల నెక్కి పోయిరదె శౌర్యస్ఫూర్తి శోభిల్లఁగన్ 137

తే॥ ఈ వరాధిపునల్లుండ్ల లోన నీవు । మానితావార్య ధైర్యభీమ ప్రతాప
శాలివని వింటి మవిచట్టురాలఁ గలిపి । కృతక పురుషుని వలె విహరింపఁ దగునె॥ 138

కం॥ లెమ్మని పలికిన నతఁడి । ట్లుమ్మలికం బొందినట్టుల నూర్పులు విగుడ
న్నొమ్మసిలి లేచి జెటల । కొమ్మగు మాయింట శ్రమకు నోర్వరు సుమీ 139

తే॥ అనినఁ బకపక నగి పరిహాసహేతు । కప్రలాపంబులాడి మార్గంబుఁ బట్టి
చటుల మృగయావినోద సంచారులగుచుఁ । గదలి రచ్చటఁ బెద్దన్న మది నెరింగి 140

కం॥ వారలకను మొరఁగుచు వని । వారణగతి నేగి పటుజవంబున వనసం
చారములగు మృగములఁ దన । చేరువ నొక చోట నుండఁ జేసి రయమునన్॥ 141

కం॥ మల్లీసుమవస్సుమనో । వల్లీ వెల్లితకు డుంగవా పంబున శౌ
ర్యోల్లాస రసము దెనలక । జల్లుచుఁ గూర్పుండు వట్టి పదయములోనన్॥ 142

తే॥ కువలయాధీశునల్లుండ్లు కొడుకులును ఘ । నాశుగాసిక దాపాశ హస్తులగుచు
ననమ మృగయావిహార వాంఛానువృత్తి । గహన వాటికిఁ జేరి రక్కాలమునను॥ 143

సీ॥ ఈరంబులను దూరి దూరంబుగాఁ గృష్ణసారంబులు రికివ బాదలరసి
పుడమి ముస్తలు ద్రుంచి మదుగులెల్లఁ గలంచి వెడలి పారిన పందియడుగు లెంచి
ముసువాహకుల డొల్చు పెనువాణాలను బొల్పు మనుబోతు తుటుముల మార్గమెరిఁగి
కంట కావలి దాట్టి గంటనుర్వర మెట్టి దంటగుస్పోతుల దారిఁ జూచి
ఖడ్గశంబర శశక మార్గములకేగి । బర్హి పారావతాదుల పథము లెంచి
మొక మొకం బైనఁ జిక్కక మేనులవసి । దప్పిగొని ప్రోలనున్న పెద్దన్నఁ జూచి 144

ఉ॥ మానవపంచబాణ యసమానపరాక్రమతాధురీణ స
న్మానము తోడ మాదురభిమానము డించి మృగాళి నెల్ల ని
క్కానన భూమిఁ గట్టితివి కంటివి నీ మహిమంబు లిట్టివే
జోనిధి వైన నిన్నుఁ బరిశోధన సేయఁగ మాకు శక్యమే 145

ఉ॥ కారణమూర్తి నీబలముఁ గానక నిర్లోకహీనసత్త్వఁగా
దూరితిమస్థులం గలసి దుష్టమనస్కులమైన యట్టిమా
నేరములాత్మనుంచక వినిర్మలభావముతోడ మాకు స
త్కారముతోడ నాకొక మృగంబునొసంగి యిటు మమ్ముఁ బంపవే॥ 146

తే॥ అనిన మోమున దరహాస మంకురింప । నవనిపతిపుత్రులకు నిట్టులని యొసంగెడు
మృగములను బట్టియిత్తు మీ మెరుగుతోడలఁ । దప్తముద్రికలిడనిందుదారిభంగి॥ 147

కం॥ కాదేని కాకపక్షము । లాదిటడరుగంగనిం డహంకారమున
న్వాదించి చనకు డిందర । భేదించెద దురిము సేయఁ బ్రియమగు నేనిన్॥ 148

మ॥ అనుపల్కుల్ విని ధారుణీశసుతు లాహా దీనసెగ్గమి చ
య్యన నాల్గేనుదినంబులం బెరుఁగుఁ బైశ్యంబంచునూహించి యా
యనచేఁ దప్తక్రియలంది మానములు డయ్యన్ ఖండచంచన్మృగా
దనము ఖ్యేష్టమృగంబులం గొని పురద్వారంబుఁ జొత్తేరఁగన్॥ 149

కం॥ భేరీభాంకరణధ్వని । మారింబున వందిమాగధులు విని తగు కై
వారంబు సేయుఁగాఁ దముఁ । జేరి రివైతాళికాద్యుచితజను లెలమిన్ 150

కం॥ చేరివారి సదన్వయాచారశౌర్య । ధైర్యగాంభీర్యసైజప్రతాపరూప
వైభవాదులు కీర్తించి వారివారి । నాగనుతించి రిగోత్రంబు లుగ్గడించి॥ 151

వ॥ అనంతరంబ 152

సీ॥ అజానుదీర్ఘబాహార్గళంబుల వానిఁ బారువిశాల వక్షంబువానిఁ
గర్ణాంతదీర్ఘనేత్రసరోజములవాని రచితమృదూర్ధ్వపుండ్రములవాని
రుచిరపద్మోదరారుణపదంబులవానిఁ గౌరవాస్త్రాభవస్త్రంబువాని
గ్రహరాజబింబప్రకాశకాంగమువానిఁ దరుణకందర్పసుందరమువానిఁ
బశుగణంబుల వెంట గోపకునిభంగి । వసుమతీశుల వెనువెంట వచ్చువాని
గరిమశశకంబు మూపునఁ గలుగువానిఁ । బ్రౌఢిఁ బెద్దన్నఁ జూచె భద్రుఁడు గొండ్రుఁడు

కం॥ చూచి తలయూఁచి పూర్వుఁడు । యాచకుఁ డౌటం దదన్వయక్రమ మెల్లన్
సూచించి హాగడె నిరుపమ । వాచికముల స్మృతులు తెలుపంచికొనంగన్ 154

సీ॥ ప్రత్యర్థిభూపాలపటుతరధ్వాంతార్క । శత్రురాజన్యాభ్రచండపవన
పరిపంథిరాడ్కూపారకుంభోద్భవ పరధరాధపభేకపన్నగేశ
ద్విణ్మహీనాయకద్వీపసంఘహర్యక్ష విమతభూపాటవీవీహోత్ర
అసుహృన్మహీశ్వరాహార్యవారళతాగ పటుశాత్రవాహీంద్రపక్షిరాజ